Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 108 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 24-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

- ఉగ్రవాద నరమేధం
- 55 ఏండ్లలో 12 వేల దాడులు
- టెర్రర్ అటాక్‌లో 20వేల మంది మృతి
- 1980లో తొలి నరమేధం
- త్రిపుర రాజధాని అగర్తల సమీపంలో ఘటన
- 500 మంది బెంగాలీలపై ఘాతుకం
- ఉమ్మడి ఏపీలోనూ ఉగ్రఘాతకం చర్యలు
- కర్నూలు జిల్లాలో రైలు పట్టాల తొలిగింపు
- దర్యాప్తులో బయటపడ్డ లష్కరే కుట్ర
- పహల్గామ్ ఘటనతోద మరోసారి యాదిలోకి అమరులను గుర్తు చేసుకుంటున్న జనం

# ఉగ్రవాద నరమేధం





అఖండ భారతంలో గడచిన 55 ఏళ్ల ఉగ్రమూకల దుశ్చర్యల చరిత్రలో.. ఇప్పటికి 12,002 ఉగ్రదాడులు జరిగాయి. ఇందులో 20,052 మంది చనిపోయారు. 30,574 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1980లో తొలి నరమేధం చోటుచేసుకుంది. త్రిపుర రాజధాని అగర్తలకు సమీపంలోని మండైలో అత్యంత తీవ్ర మారణహోమం జరిగింది. 1980 జూన్ 8వ తేదీన బెరాముర కొండవాలులోని చంపక్ నగర్‌లో తలదాచుకున్న 500 మంది బెంగాలీలను త్రిపుర ఉగ్రవాదులు చుట్టుముట్టి చంపేశారు. ఆ తర్వాత ఇంత పెద్దస్థాయిలో మారణ హోమం చోటు చేసుకోలేదు. 2006 జులై 11వ తేదీన ముంబయిలో ఏడు రైళ్లను దహనం చేసి 209 మందిని ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నారు. 2008లో ముంబయిలో లష్కరే తొయిబా దాడిలో 171 మంది అమరులయ్యారు. ఇక.. పుల్వామాలో 47 మంది సైనికుల ప్రాణాలు బలితీసుకున్నారు. ఇక.. నిన్న కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఎంజాయ్ చేయడానికి వచ్చిన టూరిస్టులపై ఉగ్రమూకలు తుపాకీ గర్జించింది. ఈ ఘటనలో 30 మంది చనిపోయారు. ఇట్లా భారత్‌లో 55 ఏళ్లుగా ఉగ్ర మారణహోమం కొనసాగుతూనే ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో 2002, డిసెంబర్ 21వ తేదీన ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 20 మంది మృతి చెందారు. 80 మంది గాయపడ్డారు. సాధారణంగా దీన్ని రైలు పట్టాలు తప్పిన ఘటనగానే అందరూ భావించారు. కానీ, ఇదొక ఉగ్ర కుట్ర అని తెలిసినా.. సూత్రధారులు, పాత్రదారులు ఎవరో తెలియలేదు. ఇది జరిగిన 13 నెలలకు లష్కరే తొయిబా ఏజెంటు సయ్యద్ అబ్దుల్ నయీమ్ అసలు విషయాన్ని బయటపెట్టాడు. కాచిగూడ-బెంగళూరు సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజామున 1:00 గంటకు కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది, అకస్మాత్తుగా రైలు పట్టాలు తప్పింది. ఇంజిన్, ఏడు బోగీలు ట్రాక్ నుంచి పడిపోయి ఒకదానికొకటి

మిగతా 2లో



## ఆ కేసు కొట్టేయండి..

## హైకోర్టులో సిఎం రేవంత్

# పిటిషన్

**హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సిఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



# పాకిస్థాన్‌తో అన్ని దౌత్య సంబంధాలు కట్

- సింధూ జలాల ఒప్పందం రద్దు
- ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం
- భారత్‌లోని పాక్ టూరిస్టులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశం
- వాఘా-అటారీ చెక్ పోస్ట్ నిలిపివేత

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన మారణహోమానికి భారత్ ప్రతీకారం తీర్చుకునేందుకు అడుగులు ముందుకు వేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ తీరుపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు పాకిస్థాన్ తో దౌత్య సంబంధాలను పూర్తిగా తెంచుకుంటున్నట్లు ప్రకటించింది. పాక్ పౌరులు, పర్యాటకులు వారంలో తమ దేశానికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.అటారీ చెకోపోస్టును వెంటనే నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. పాకిస్థాన్ కు చెందిన పౌరులను భారత్‌లోకి అనుమతించేది తేల్చి చెప్పింది. .పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ కమిటీ భేటీలో ఈ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. పాక్‌కు చెందిన పౌరులు 48 గంటల్లో దేశాన్ని వీడాలని ఆదేశించారు. పాకిస్థాన్ పర్యటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాకిస్థాన్ పౌరులు భారత్‌లోకి అనుమతించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు భారత్‌లో ఉన్న పాక్ హైకమిషన ర్‌ను సైతం దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని తక్షణం తాత్కాలిక నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సీమాంతర

మిగతా 2లో

## ప్రజల గొంతుక బిఆర్ఎస్: కెటిఆర్




**వరంగల్ :** చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినా ఒక్క బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల కోసం నిలబడి ప్రజా గొంతుకగా నిలిచిందని మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా, హన్మకొండ ఎల్కతుర్తిలో పార్టీ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన బుధవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముందుగా జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల చేతలో హతమైన భారతీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ఏ రాజకీయ లబ్ధి కోసమో చేస్తున్నటువంటి సభ కాదన్నారు. టిఆర్‌ఎస్ (బిఆర్‌ఎస్) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న సభ అని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టుకు వచ్చి కనుమరుగై పోయాయని అన్నారు. చివరి దాకా నిలబడింది రెండు పార్టీలు మాత్రమేనని అన్నారు. ఒకటి దివంగత ఎన్టీ రామారావు స్థాపించిన టిడిపి, మరో పార్టీ కెసిఆర్ స్థాపించిన

మిగతా 2లో

### దేశ అభివృద్ధిని చూడలేక పాక్


# దొంగ దెబ్బ

- బిజెపి ఎంపీలు..



**హైదరాబాద్ :** హైదరాబాద్ – పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని.. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్థాన్ నిప్పులు పోస్తుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. నేడు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, భారత్‌ను దెబ్బతీయాలని పాక్ చూస్తే అది ఆ దేశ పొరపాటే అన్నారు. ఈ దాడి సిగ్గుమాలిన చర్య అని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దోషులను వీడే ప్రసక్తే లేదని

మిగతా 2లో



## ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టం..

# దిమ్మతిరిగేలా జవాబు ఇస్తాం

- రాజ్ నాథ్ సింగ్

**న్యూఢిల్లీ:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ దాడులకు పాల్పడిన వారిని ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టబోమని దిమ్మతిరిగేలా జవాబి స్తామని హెచ్చరించారు. ఈ దాడి నేపథ్యంలో ఆర్మీ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదులను

మిగతా 2లో

# 'సెవిస్' రద్దుపై కోర్టు కీలక ఆదేశం.. అమెరికాలోని విదేశీ విద్యార్థులకు ఊరట

- అమెరికాలో 133 మంది అంతర్జాతీయ విద్యార్థుల సెవిస్ రికార్డుల పునరుద్ధరణ.
- మూర్తి లా ఫర్మ్ దావాతో జార్జియా ఫెడరల్ జడ్జి తాత్కాలిక ఉత్తర్వులు.
- చిన్న కారణాలతో వీసాలు, సెవిస్ రద్దు చేసినట్లు ఆరోపణలు.
- బాధిత విద్యార్థుల్లో 50 శాతం మంది భారతీయులే

2





2

# వీరే ఆ టెర్రరిస్టులు

# ఉగ్రవాద నరమేధం

ఢీకొన్నాయి. 20 మంది మరణించారు. దాదాపు 80 మంది గాయపడ్డారు, సమీపంలోని గూటి పట్టణంలో ఆసుపత్రికి 30 మంది క్షతగాత్రులను తరలించారు. తొలుత ప్రమాదానికి కారణం తెలియలేదు. ఆర్పీఎఫ్ వైఫల్యంగా అనుమానించారు. కానీ, దర్యాప్తులో రైలు పట్టాను కోసిన బ్లేడ్, ఒక వస్త్రం ఘటనా స్థలిలో దొరికాయి. పథకం ప్రకారం కొన్ని రోజులుగా ఈ కుట్ర జరిగిందని గుర్తించారు. అప్పటికే దేశవ్యాప్తంగా రైళ్ల మార్గాల విధ్వంసమే లక్ష్యంగా 100 దేశీయ ఉగ్రవాద గ్రూపులు పని చేస్తున్న విషయాన్ని బేరీజు వేసుకున్నారు.

ఇదొక ఉగ్ర మూక కుట్రగా నిర్ధారణకు వచ్చారు. ఈ దాడి జరిగిన 13 నెలల తర్వాత, హైదరాబాద్‌లో పోలీసులు లష్కరే తోయిబా కార్యకర్త సయ్యద్ అబ్దుల్ నయీమ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు, 'బ్రెయిన్‌వేవ్ ఫింగర్ ప్రింటింగ్ పరీక్షలో ఇతను దొరికిపోయాడు. ఈ రైలు విధ్వంసం, సాయిబాబా ఆలయంలో ఇద్దరు భక్తులను హతమార్చిన బాంబు దాడిలో నయీమ్ కీలకపాత్రధారిగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

**గడచిన పాతికేళ్లల్లో ఉగ్ర నరమేధం**

- మార్చి 2000.. అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్ పొర గ్రామంలో మార్చి 21న దాడి జరిగింది.

రాత్రి సమయంలో సిక్కు వర్గం లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 36 మంది ప్రాణాలు కోల్పోయారు..

- ఆగస్టు 2000 : అమర్‌నాథ్ యాత్రికులను లక్ష్యంగా చేసుకొని నున్‌వాన్ బేస్ క్యాంప్‌పై ముష్కరులు దాడులకు పాల్పడ్డారు. యాత్రికులు సహా మొత్తం 32 మంది చనిపోయారు.
- జులై 2001: మరోసారి అమర్‌నాథ్ యాత్రికులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులు చేశారు. అనంత్‌నాగ్‌లోని శేష్‌నాగ్ బేస్ క్యాంప్‌పై దాడిలో 13 మందిని పొట్టనపెట్టుకున్నారు.
- అక్టోబర్ 2001: శ్రీనగర్‌లోని జమ్మూకశ్మీర్ అసెంబ్లీ కాంప్లెక్స్‌పై అక్టోబర్ 01న ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఆ ఘటనలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు.
- 2002: అమర్‌నాథ్ యాత్రికులే టార్గెట్‌గా చందన్‌వాడీ బేస్ క్యాంప్‌పై ముష్కరులు మళ్లీ దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో 11 మంది చనిపోయారు.
- నవంబర్ 2002: జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై దక్షిణ కశ్మీర్‌లోని లోయర్ ముండా ప్రాంతంలో నవంబర్ 23న ఐఈడీ పేలుడులో 19 మంది చనిపోయారు. మృతుల్లో 9 మంది భద్రతా సిబ్బంది, ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు.
- మార్చి 2003: పుల్వామా జిల్లా నందిమార్గ్ గ్రామంలో కశ్మీరీ పండిట్లపై దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులు 24 మందిని ఊచకోత కోశారు. అందులో 11 మంది మహిళలు ఉండగా, ఇద్దరు చిన్నారులున్నారు.
- జూన్ 2005: పుల్వామాలోని ఓ ప్రభుత్వ పాఠశాల ముందున్న రద్దీ మార్కెట్‌లో జూన్ 13న కారుదాడి జరిగింది. ఇందులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.

వీరిలో ఇద్దరు విద్యార్థులు, ముగ్గురు సీఆర్పీఎఫ్ అధికారులు ఉన్నారు. మరో 100 మందికి గాయాలయ్యాయి.

- జూన్ 2006: కుల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో తొమ్మిది మంది నేపాల్, బిహార్‌కు చెందిన కూలీలు ప్రాణాలు కోల్పోయారు.
- జూన్ 10 2017: కుల్గాం ప్రాంతంలోనే అమర్‌నాథ్ యాత్ర బస్సుపై దాడి చేశారు. ఈ అటాక్‌లో ఎనిమిది మంది మరణించారు

**పుల్వామా.. పహల్గాంల్లోనే..**

- పుల్వామా ఎటాక్ 2019 : 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన దాడి యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. సైనికులు వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ భయంకర ఘటనలో 40మంది సీఆర్పీఎఫ్ సైనికులు మృతి చెందారు. ఈ ఘటనలో ఓ ఉగ్రవాది కూడా హతమయ్యాడు

2024లోనూ జమ్మూకశ్మీర్‌లో అనేక ఉగ్రదాడి ఘటనలు జరిగాయి. పహల్గాంలో పర్యటక జంటపై మిలిటెంట్లు దాడి చేశారు. నవంబర్ 3వ తేదీన శ్రీనగర్‌లో రద్దీగా ఉండే సండే మార్కెట్‌పై గ్రెనేడ్ దాడి చేశారు. ఈ ఘటనలో 12 మంది గాయపడ్డారు.

- 2024 ఏప్రిల్ 22 : పహల్గాం పర్యాటక కేంద్రంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధంలో 30 మంది పర్యాటకులు మృతి చెందారు. ఇందులో ఇద్దరు విదేశీయులు ఉన్నారు.

# పాకిస్థాన్‌తో అన్ని దౌత్య సంబంధాలు కట్

ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతు నిలిపివేసేంతవరకు ఇది అమలవుతుంది.దిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నేవీ, వైమానిక సలహాదారులు వారం రోజుల్లోనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఉన్న భారత హైకమిషన్ కార్యాలయంలో ఉన్న ఇదే హోదా గల భారత ఉద్యోగులను వెనక్కు పిలిపిస్తోంది. పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న అటారీ చెక్‌పోస్ట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్ వైపు నుంచి సరైన పత్రాలతో వెళ్లినవారు కూడా ఈ ఏడాది మే 1 లోపు తిరిగి రావాలి.

కేబినెట్ కమిటీలో చర్చించిన అంశాలకు సంబంధించి భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వివరాలను వెల్లడించారు. మోదీ అధ్యక్షతన జరిగిన సీసీఎస్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇవే..

1. 1960 నాటి సింధు జలాల ఒప్పందం వెంటనే రద్దు చేయబడుతుంది
2. అటారీ-వాఘా సరిహద్దు తక్షణమే మూసివేయబడుతుంది. చెల్లుబాటు అయ్యే ఎండార్స్‌మెంట్‌లతో సరిహద్దు దాటినవారు 2025 మే 1లోపు ఆ మార్గం గుండా తిరిగి వచ్చేందుకు అవకాశం ఉంటుంది.
3. సార్క్ వీసా మినహాయింపు పథకం (SVES) వీసాల కింద పాకిస్తాన్ జాతీయులు భారతదేశానికి రావడానికి అనుమతించబడరు. పాకిస్థానీ పౌరులకు గతంలో జారీ చేసినటువంటి SVES వీసాలు రద్దు చేయబడినట్లు పరిగణించబడతాయి. SVES వీసా కింద ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ఏ పాకిస్తానీ జాతీయుడైనా భారతదేశంను 48 గంటలలోపు వీడి వెళ్లాల్సి ఉంటుంది.
4. న్యూ ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నౌకాదళం, వైమానిక సలహాదారులను పర్సనా నాన్ గ్రేటాగా ప్రకటించారు. వారు భారతదేశం విడిచి వెళ్ళడానికి ఒక వారం సమయం ఇచ్చారు. ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన రక్షణ, నౌకాదళం, వైమానిక సలహాదారులను ఉపసంహరించుకుంటుంది. సంబంధిత హైకమిషన్లలోని ఈ పోస్టులు రద్దు చేయబడినట్లు పరిగణించబడతాయి.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి ఘటనలో "బాహ్య శక్తుల హస్తం" ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు కీలక చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం, అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేయడం వంటి ప్రధాన నిర్ణయాలున్నాయి.భారత్ తీసుకున్న అత్యంత కీలకమైన చర్యల్లో 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిరవధికంగా నిలిపివేయడం ఒకటి. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకుంటున్నాయి. పాకిస్థాన్‌లోని కోట్ల మంది ప్రజలకు ఈ నదులే ప్రధాన నీటి వనరు. 1960 సెప్టెంబర్ 19న ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 1965, 1971, 1999 యుద్ధాల సమయంలోనూ నిలిచిన ఈ చారిత్రక ఒప్పందాన్ని భారత్ ఇప్పుడు నిలిపివేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ విశ్వసనీయంగా, శాశ్వతంగా విడనాడే వరకు ఈ ఒప్పందం నిలిపివేతలో ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.మరో కీలక నిర్ణయంగా, అటారీ-వాఘా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే అనుమతుల తో సరిహద్దు దాటిన వారు 2025 మే 1వ తేదీలోగా ఇదే మార్గం గుండా తిరిగి తమ దేశాలకు వెళ్లవచ్చని సూచించారు. సార్క్ వీసా మినహాయింపు పథకం (ఎస్.వీ.ఈ.ఎస్.) కింద పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేశారు. గతంలో జారీ చేసిన ఎస్.వీ.ఈ.ఎస్. వీసాలను రద్దు చేశారు. ప్రస్తుతం ఆ వీసాపై భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు.

ఇంకా, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లోని నేవల్, ఎయిర్ అడ్వైజర్లను 'పర్సన నాన్ గ్రాటా' (అవాంఛనీయ వ్యక్తులు)గా ప్రకటించారు. వారు వారం రోజుల్లోగా భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనికి ప్రతిగా ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి నేవీ, ఎయిర్ అడ్వైజర్లను భారత్ ఉపసంహరించు కోనుంది. ఇరు దేశాల హైకమిషన్లలో ఈ పోస్టులు రద్దయినట్లేనని ప్రకటించారు. ఈ అధికారుల సహాయక సిబ్బంది ఐదుగురిని కూడా ఇరువైపులా వెంటనే ఉపసంహరించనున్నారు. ఇరు దేశాల హైకమిషన్లలోని మొత్తం సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 55 నుంచి 30కి తగ్గించనున్నారు. ఈ తగ్గింపు ప్రక్రియ 2025 మే 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.సీసీఎస్ సమావేశంలో భద్రతా పరిస్థితులను సమీక్షించి, భద్రతా దళాలను అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు.

పహల్గామ్ దాడికి పాల్పడిన వారిని, వారికి సహకరించిన వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. ఇటీవల తహవ్వూర్ రాణాను అప్పగించిన తరహాలోనే, ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన నొక్కి చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు విజయవంతంగా జరగడం, ఆ ప్రాంతం ఆర్థిక వృద్ధి వైపు పయనిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడాన్ని సీసీఎస్ తీవ్రంగా పరిగణించిందని మిస్రీ వివరించారు.

# ప్రజల గొంతుక బిఆర్ఎస్: కెటిఆర్

బిఆర్ఎస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంఠక పాలన చేస్తుంటే ఎదిరించి పోరాడే శక్తి ఒక్క బిఆర్ఎస్‌కే ఉందన్నారు.బిజెపి, కాంగ్రెస్ ఒక్కటేనని, ఆ రెండు పార్టీలు అనుకొని పనిచేస్తున్నాయని అన్నారు. మూసీ ప్రాజెక్టుతో దాని పరివాహక ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నా బిజెపి నేతలకు వారి బాధలు పట్టకపోగా కాంగ్రెస్‌కు వంత పాడుతున్నారని అన్నారు. మూసీ, హెచ్‌యుసి, హైడ్రా లాంటి పనులతో ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేస్తూ విధ్వంసం చేస్తోందని ఆరోపించారు.

ఈ అరాచకంపై ప్రశ్నించే పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒక్క తమ పార్టీయేనని అన్నారు. ప్రజా సమస్యలపై నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రజతోత్సవ బహిరంగ సభకు కొద్ది రోజుల సమయం ఉందని, పల్లె పల్లె కదిలి లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సౌకర్యం హన్మకొండ వైపు నుంచి వాహనాలు సురావైన్స్ వైపు, హుజురాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎమ్మార్వో కార్యాలయం వైపు, సిద్దిపేట నుంచి వచ్చే వాహనాలు ఇంద్రనగర్‌లో మూడుచోట్ల కలిపి సుమారుగా 800 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించామని చెప్పారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో సభకు వచ్చే జనాలు సేద తీరడం కోసం పది లక్షల వాటర్ బాటిల్స్, పది లక్షల మజ్జిగ ప్యాకెట్లను అవసరమనుకుంటే ఇంకెక్కువనైనా సమకూర్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. వేదిక చుట్టుపక్కల 10 నుండి 20 చోట్ల 100 పడకలతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, 15 ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తూనే సమయానికి కరెంటుకోత పెడుతుందేమోనన్న ఉద్దేశంతో 240 కేవి జనరేటర్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

ఇప్పటికే సూర్యాపేట, వర్ధన్నపేట, తొర్రూర్ ప్రాంతాల నుండి వందలాదిగా రైతులు ఎడ్లబండ్లు కట్టుకొని బయలుదేరారని, ఇదంతా స్వచ్ఛందంగా రైతులే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతో బయలుదేరారని అన్నారు. జరగబోయే సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా 15 లక్షల ప్రజలు రాబోతున్నారని, ఇప్పటికే వాహనాలు సమకూర్చుకోవడం తోపాటు ఇంకా ఎక్కువ కూడా ఏర్పాటు చేయమని సందేశాలు పంపుతున్నారని అన్నారు. సభ నిర్వహణ అంగరంగ వైభవ%శీ%గాఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమం నుండి కెసిఆర్‌కు అండగా నిలిచిందని, అందుకే వరంగల్‌లో రజతోత్సవ వేడుకల సభ ఇక్కడ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి పక్ష నేత సిరికొండ మధుసూదన చారి, నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రా జేశ్వర్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, సత్యవతి రాథోడ్, రాజయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**కెటిఆర్‌కు ఘన స్వాగతం**

ఎలుకతుర్తిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ రజతోత్సవం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించేందుకు కెటిఆర్ హైదరాబాదు నుండి కాన్వాయ్ ద్వారా వరంగల్‌కు చేరుకున్నారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలిపారు. జనగామ నుండి పల్లా రాజేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికి రైతులు కాన్వాయ్‌తో వరంగల్‌కు చేరుకున్నారు. భీమారం నుండి హసన్పర్తి వరకు కాన్వాయ్ భారీగా చేరుకుంది. సభ స్థలికి చేరుకున్న కెటిఆర్ వాహనం దిగి, సభ పరిసరాలు, ఏర్పాట్లను పరిశీలించి కొన్ని చేర్పులు, మార్పులను సూచించారు.

# పంటల బీమాపై కసరత్తు

హైదరాబాద్ : రాష్ట్రంలో రైతాంగం ప్రయోజనాలను పరిరక్షించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఆదిశగా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతన్నల సం క్షేమం దిశగా పంటల భీమా పథకం అమలుచేసేందుకు కసర త్తు చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు వెల్లడించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావుతో పాటు సంబంధిత ఇతర అధికారులతో పంటల భీమా పథకం అమలుకు సంబంధించిన ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పంటల భీమా పథకం కింద రైతులందరికి భీమా అందేలా, ఏఏ పంటలకు భీమా పథకాన్ని వర్తింపచేయాలనే అంశాలపై మంత్రి నిపుణులతో చర్చించారు. వానాకాలం, యాసంగి కాలాల్లో ఏఏ పంటలకు ఏఏ విపత్తుల కింద బీమా వర్తింపచేయాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు. నష్టం కలిగే సంభావ్యత ఆధారంగా రాష్ట్రాన్ని పదకొండు క్లస్టర్లుగా విభజించడం జరిగిందని, సాధారణంగా వానాకాలం సీజన్ లో సుమారు 128 లక్షల ఎకరాలలో రైతాంగం పంటలు వేయడం జరుగుతుందని అధికారులు వివరించారు.ప్రధానంగా వాటిలో వరి 66.78 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.23, పత్తి 44.75, మిర్చి 1.90, సోయాబీన్ 3.80, కంది 5.21 లక్షల ఎకరాలు సాగుజరుగుతుందని వివరించారు. యాసంగి పంటకాలంలో మొత్తం 78 లక్షల ఎకరాలల్లో పంటలు సాగు అవుతున్నాయని, వాటిలో వరి 59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 9, వేరుశనగ 2.2, శనగ 1.7 లక్షల ఎకరాల్లో సాగవుతుందని అధికారులు మంత్రికి వివరించారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం మార్గదర్శకాల ప్రకారంగా వానాకాలానికిగాను మొత్తం ప్రీమియంలో రైతు వాటా రెండు శాతం, యాసంగి పంటకాలంలో 1.5 శాతం, వాణిజ్య, ఉద్యానపంటలకు గాను ఐదు శాతం ప్రీమియం ఉంటుందని, మిగిలిన ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వం,



కేంద్రప్రభుత్వం 50:50 వాటాగా భరిస్తున్నట్లు తెలిపారు. రైతులందరికి పంటలభీమా వర్తింపచేయడం వల్ల స్థూల పంట విస్తీర్ణంలోని 98 శాతం విస్తీర్ణానికి భీమా వర్తిస్తుందని మంత్రికి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వాతావారణ మార్పుల వల్ల, అకాల వర్షాల వల్ల, అధిక వర్షాల వల్ల వడగండ్ల వానల వల్ల, వర్షాభావ పరిస్థితుల వల్ల కలిగే పంట నష్టానికి పంటల భీమా పథకం అమలు ద్వారా రైతులకు కలిగే నష్టాన్ని కొంతవరకు భర్తీచేయడానికి అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దిగుబడి ఆధారిత భీమా పథకం కింద వరి, మొక్కజొన్న, కంది, మినుము, సోయాబీన్, వేరుశనగ, శనగ, నువ్వులు, మొదలైన పంటలు వాతావరణ ఆధారిత భీమా పథకం కింద పత్తి, మిరప, మామిడి, ఆయిల్ పామ్, టమాట, బత్తాయి వంటి పంటలకు భీమా వర్తింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి వెల్లడించారు. పూర్తిస్థాయిలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల భీమాపథకానికి కావాల్సిన రూపకల్పన చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఎండాకాలంలో వడగళ్ల వర్షం వల్ల నష్టపోయే వరి, మామిడి వంటి ప్రధాన పంటలకు పూర్తి స్థాయి నష్ట పరిహారాన్ని రైతులకు అందించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఏ విధంగా అమలుచేస్తున్నాయనేది అధ్యయనం చేసి, రైతులందరికి ప్రయోజనం చేకూరే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# వీరే ఆ టెర్రరిస్టులు

**కశ్మీర్ :** కశ్మీర్ ఫహల్గామ్‌లో ఇటీవల నరమేథం సాగించినట్లు అనుమానిస్తున్న ఉగ్రవాదులు ముగ్గురి ఊహాచిత్రాలను (స్కెచ్) జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరికి సంబంధించిన వివరాలు , ఆచూకి ఉంటే తమకు తెలియచేయాలని ప్రకటన వెలువరించారు. ముష్కరులు జరిపిన అతి సమీపపు కాల్పుల్లో 26 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువగా పర్యాటకులే ఉన్నారు. రెండు మూడు రకాల స్కెచ్‌లను , ఘటనాస్థలిలోని ప్రత్యక్ష సాక్షుల కథనాల మేరకు ఇప్పుడు విడుదల చేశారు. ఉగ్రవాదుల మూకను పట్టుకోవడానికి పోలీసు బలగాల దర్యాప్తు ముమ్మరం అయింది. ఉగ్రవాదులు ముగ్గురూ యువకులే. వీరిలో నూనుగు మీసాలు, చిన్నపాటి గడ్డంతో ఉన్నవాడు కూడా ఒక్కడున్నాడు. ఈ ఉగ్రవాద అనుమానితుల పేర్లు అసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూ తల్హా అని , వీరికి మూసా, యూనస్, అసిఫ్ అనే మారు పేర్లు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు.

కశ్మీర్‌లో ఇంతకు ముందు జరిగిన పలు ఉగ్రవాద దాడుల వెనుక వీరు ఉన్నట్లు, ఇప్పుడు జరిపింది వీరి చర్యలలో పరాకాష్ట వంటిదని వివరించారు. పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా కొత్తగా పుట్టుకొచ్చిన ది రెసిస్టెంట్స్ ఫోర్స్ ( ఆర్ఎఫ్)కు చెందిన వారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఫహల్గామ్‌లోని బైసారన్ పర్యాటక పచ్చికమైదానాలలో వీరు రక్తపాతం సృష్టించి వెళ్లారు. నిషేధిత లష్కరే తోయిబా ఆగకుండా జరుపుతున్న ఉగ్రవాద దాడుల జాబితాలో ఇప్పుడు ఈ ఘటన కూడా చేరింది. స్కెచ్‌లను కేంద్రీయ భద్రతా బలగాలు , నిఘా సంస్థలు కూడా ధృవీకరించాయి. ఈ ముగ్గురిలో ఒక్కడు హతుడైనట్లు ప్రకటించారు. మిగతా ఇద్దరిని పట్టుకుంటే దాడి వివరాలు, పాకిస్థాన్ లోగుట్టు తెలిసేందుకు వీలుంటుంది. ఫహల్గామ్ ఇతర ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతంలోనే మరి కొందరు ఉగ్రవాదులు పొంచి ఉన్నట్లు, మరిన్ని దాడులను చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడైంది.

ఇప్పుడు లభ్యమైన స్కెచ్‌లు గత ఏడాది చివరిలో హతుడైన లష్కరే ఉగ్రవాది జునాయిడ్ అహ్మద్ భట్ సెల్‌ఫోన్‌లో కన్పించిన ఫోటో ఆధారంగా ఈ స్కెచ్ రూపొందించారు. డిసెంబర్ నుంచి కూడా ఉగ్రవాదులు జట్లు జట్లుగా ఈ ప్రాంతంలోనే సంచరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. ఇప్పుడు వేసవిలో పర్యాటకులు ఎక్కువగా ఉన్న సమయం చూసుకుని , ఈ ప్రాంతంలో దాడికి దిగినట్లు వెల్లడవుతోంది. చుట్టుపక్కల ఉండే అత్యంత దుర్భేధ్యమైన ఫహల్గామ్ కొండలలోనే ఆరుగురు వరకూ ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వీరిని వెలుపలికి రప్పించేందుకు బలగాలు రంగంలోకి దిగాయి.

## దేశ అభివృద్ధిని చూడలేక
## పాక్ దొంగ దెబ్బ - బిజెపి ఎంపీలు..

స్పష్టం చేశారు. ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ,. "దేశ అభివృద్ధి చూడలేక పాక్ భారత్ ను దొంగ దొబ్బ తీసింది. కశ్మీర్ సంస్కృతిని కాపాడేందుకు మోడీ చేస్తోన్న ప్రయత్నం అడ్డుకునేందుకు కుట్ర చేసింది. పాక్ ఉగ్రవాద చర్యలకు మానుకోకపోతే.. ప్రపంచ దేశాలు పాక్‌ను ఉగ్రదేశంగా ప్రకటించడం ఖాయం. పాక్ లో ఉన్న ఉగ్రవాదులను ఏరి వేయాలి. బాధిత కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటాం. ఘాతుకం జరిగినప్పుడు నిన్న నేను శ్రీనగర్‌లో ఉన్నాను. పాక్ దొంగ దెబ్బలు దేశ ప్రజలంతా ఖండించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**పాక్ తగిన విధంగా బుద్ధి చెబుతాం .. ఈటల, కొండ విశ్వేశ్వరరెడ్డి**

"బాధిత కుటుంబాలకు ప్రగడ సానుభూతి. దాడికి పాల్పడ్డ వారికి మూల్యం తప్పదు. పాక్ కుట్రలో బాగానే దాడి జరిగింది. హిందువుల అని అడిగి మరి దాడి చేయడం దుర్మార్గమైన చర్య. టెర్రరిజం ఎక్కడున్నా అంతం చేయాలి.

ఇదొక్క పిరికి పంద చర్య" అని ఎంపీ ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. నిన్నటి దాడి భారత్ ఐక్యత పై జరిగిందని.. దీని పరిణామాలు చాలా సీరియస్ గా ఉంటాయని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఇజ్రాయెల్ టూరిస్ట్ పై హమాస్ జరిపిన దాడికి మూల్యం చెల్లించుకుంటుందని.. ఇదే విధమైన బుద్ధి భారత్ పాక్ కు చెప్పడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

## ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టం..
## దిమ్మతిరిగేలా జవాబు ఇస్తాం: రాజ్ నాథ్ సింగ్

వదిలపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా.. వారి వెనుక ఎవరు ఉన్నా.. విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో బుద్ధి చెబుతామన్నారు. పహల్గామ్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని.. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

## 'సెవిస్' రద్దుపై కోర్టు కీలక ఆదేశం..
## అమెరికాలోని విదేశీ విద్యార్థులకు ఊరట

**అమెరికా :** అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు, స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సెవిస్) రికార్డుల రద్దు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూర్తి లా ఫర్మ్ దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన జార్జియాలోని ఫెడరల్ జడ్జి, చట్టవిరుద్ధంగా 'సెవిస్' రికార్డులు రద్దు చేయబడిన 133 మంది విద్యార్థులకు తాత్కాలిక ఊరట కల్పించారు. వారి 'సెవిస్' రికార్డులను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశిస్తూ తాత్కాలిక ఉత్తర్వులు(టీఆర్ఓలు) జారీ చేశారు. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ , ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ఇటీవల అనేక మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసి, వారి 'సెవిస్' రికార్డులను రద్దు చేస్తున్నాయి. చాలా సందర్భాలలో నేరారోపణలు రుజువు కాకపోయినా, కేవలం చిన్న చిన్న సమస్యలు (ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటివి) పేర్కొంటూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ప్రకారం, 2025 జనవరి 20 నుంచి ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రద్దు చేసిన 4,736 సెవిస్ రికార్డులలో 50 శాతం మంది భారతీయ విద్యార్థులే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది ఎఫ్-1 వీసా హోల్డర్లు, ఆప్టిమల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) చేస్తున్నవారే ఉన్నారు. ఓపీటీలో ఉన్నవారు ఇప్పటికే చదువు పూర్తిచేసి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు.మూర్తి లా ఫర్మ్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్టు జారీ చేసిన టీఆర్ఓలు ప్రస్తుతానికి తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తాయి. కేసులో తుది తీర్పు వచ్చేవరకు విద్యార్థుల 'సెవిస్' రికార్డులు పునరుద్ధరించబడతాయి. అయినప్పటికీ టీఆర్ఓ మంజూరు చేయడం... కేసులో విజయావకాశాలు బలంగా ఉన్నాయని సూచిస్తుందని వారు పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలు, కొన్నిసార్లు నిరసనల సమీపంలో ఉండటం లేదా అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వాటికే 'సెవిస్' రద్దు చేస్తున్నారని, దీనికి స్పష్టమైన నియమ నిబంధనలను ప్రభుత్వం ఉదహరించడం లేదని న్యాయవాదులు వాదిస్తున్నారు. ఈ చర్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు గురవుతున్నారు. విద్యాభ్యాసం మధ్యలో ఉన్నవారు, భారీగా పెట్టుబడులు పెట్టినవారు భవిష్యత్తుపై అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారు. 'సెవిస్' రద్దు చేస్తే విద్యార్థి హోదా కూడా రద్దయినట్లేనా, కాదా అనే దానిపై కూడా స్పష్టత కొరవడిందని మూర్తి లా ఫర్మ్ తెలిపింది.

## 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా
## కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయ బుధవారం నాడు నిరసనలతో అట్టుడికింది. ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ లోయ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ పాటించారు. గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ఈ రక్తపాతాన్ని తీవ్రంగా ఖండించారు. పౌర సమాజ సభ్యులు, వ్యాపార సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సాధారణ పౌరులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి హింసాత్మక చర్యలను ఏమాత్రం సహించరాదని నిరసనకారులు అధికారులను డిమాండ్ చేశారు. శాంతి, న్యాయం, మత సామరస్యానికి కశ్మీరీలు కట్టుబడి ఉన్నారని ఈ నిరసన ప్రదర్శన చాటి చెప్పింది.

మరోవైపు, కశ్మీర్‌లోని అన్ని పాఠశాలల్లోనూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం అసెంబ్లీల సమయంలో మరణించిన పర్యాటకుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు, సంతాప సమావేశాలు నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింని ఒమర్ చెప్పారు: ఖర్గేఈ దాడి ప్రభావం స్థానిక పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పర్యాటక రంగం క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ దాడి జరగడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరులో మాట్లాడుతూ, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తనకు తెలిపారని వెల్లడించారు. "వేసవి కాలం ఇప్పుడే ప్రారంభమైంది, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం మొదలుపెట్టే సమయం ఇది.

సత్యమేవ జయతే



# సర్వే ముగిసి ఐదు నెలలు..

# పారితోషకం ఇంకెప్పుడు ఇస్తరు.?

## ఇంకా జరగని చెల్లింపులు, కార్యాలయాల చుట్టూ సర్వే సిబ్బంది ప్రదక్షిణలు

## - అధికారులకు విన్నవించినా పట్టింపులేదు



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఇంకా పారితోషకం అందలేదు. ఐదు నెలలుగా ఎదురుచూస్తున్నా ఇంకా వారి ఖాతాల్లో జమ కావటం లేదు. సర్వే పూర్తైన వెంటనే సిబ్బంది ఖాతాల్లో నేరుగా వేసేందుకు ప్రభుత్వం మొదట నిధులు విడుదల చేసినా.. ఆ తర్వాత నిలిపేసింది. ఎంపీడీవోల ద్వారా పంపిణీ చేస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఖాతాల్లో జమ కాలేదు. దీంతో, వారంతా కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతుండగా, ప్రభుత్వ తీరుతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన ప్రజల రిజర్వేషన్లు పెంచుతామని ప్రభుత్వం చేసిన ప్రకటన మేరకు గతేడాది నవంబర్ నెలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) చేసింది. జిల్లావ్యాప్తంగా 3,171మంది సిబ్బందిని సర్వే కోసం వినియోగించుకున్నది. వీరిలో 2,864 మంది ఎన్యూమరేటర్లు, 287 మంది సూపర్వైజర్లు, 20 మంది ప్రత్యేకాధికారులతో పాటు సర్వేలో సేకరించిన వివరాలు ఆన్లైన్లో పొందుపర్చేందుకు 2,256 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను వినియోగించారు. అందులో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సీవోలతోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు ఉన్నారు. వీరంతా గతేడాది నవంబర్ 9 నుంచి 24 వరకు ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టారు. ఆయా కుటుంబాల సమాచారాన్ని ప్రత్యేకంగా ముద్రించిన ఫాంలలో నమోదు చేశారు. ఎలాంటి తప్పొప్పులూ లేకుండా క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సర్వే వివరాలు వెబ్సైట్లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించారు. వారు కూడా నిర్దేశించిన గడువులోపే అప్లోడ్ చేశారు. అప్పగించిన సర్వేను గడువులోపే విజయవతంగా పూర్తి చేసిన అనంతరం సర్వే సిబ్బంది ఖాతాల్లో పారితోషకం జమచేయాలి.

నిజానికి సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు ఒక్కొక్కరికి ₹10వేలు, సూపర్వైజర్లకు ₹12 వేలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రైవేట్ వ్యక్తులైతే ఒక్కో షిఫ్టుకు ₹750, ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే కాంట్రాక్టు ఆపరేటర్లకు ₹350 చొప్పున అందించేందుకు నిర్ణయించిన ప్రభుత్వం ముందే నిధులు విడుదల చేసింది. పూర్తి కాగానే సిబ్బంది ఖాతాల్లో జమచేయాలని జిల్లా యంత్రాంగంను ఆదేశించింది. ఇందుకనుగుణంగా చెల్లించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. సర్వేలో పాల్గొన్న వారు అందజేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా ట్రెజరీకి గతేడాది డిసెంబర్లోనే పంపినట్లు సంబందిత అధికారులు పేర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వం అంతలోనే ఆ నిధులు వెనక్కు తీసుకుని, ఇతర అవసరాలకు వినియోగించినట్లు తెలుస్తుంది. నాటినుంచి నేటి వరకు నిధులు విడుదల చేయకపోవటంతో సర్వే చేసిన సిబ్బంది పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి. సర్వేలో పాల్గొన్నవారిలో కొద్దీ మంది మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులుండగా, అత్యధికులు ప్రైవేట్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వారే ఉన్నారు. ప్రభుత్వ సూచనతోనే వీరు సర్వేలో పాల్గొన్నా, ఆ సంస్థలు వేతనం ఇవ్వలేదు. ప్రభుత్వం ఇంకా పారితోషకం విడుదల చేయలేదు. దీంతో, తాము కుటుంబ పోషణకు నానా తంటాలు పడాల్సి వస్తుందంటూ వాపోతున్నారు. ఇప్పటికైనా వారికి చెల్లించాల్సిన సర్వే డబ్బులు వెంటనే సిబ్బంది ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సొంత ఖర్చులతో సర్వే చేశాం%ొ% ఇప్పటివరకు డబ్బులు రాలే : మంద నాగలక్ష్మి, సప్తగిరి కాలనీ, కరీంనగర్

సమగ్ర ఇంటింటి సర్వే చేయాలనే అధికారుల సూచనతో గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నగరంలోని పలు డివిజన్ లలో ఆటోలో ఇల్లిల్లు తిరిగి సర్వే చేశాను. ఆటో చార్జీలు నేనే చెల్లించాను. పిల్లాపాపలను వదిలిపెట్టి సర్వే వివరాలను డాటా ఎంట్రీ కూడా చేశాను. వివరాలు ఆన్లైన్లో పొందుపరిచిన వెంటనే డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెప్పారు. ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయలేదు. సర్వేకు ముందే విడుదల చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం సమంచితం కాదు. వెంటనే మా ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి.

# మానవత్వం చాటుకున్న రెడ్డి ఖానాపూర్ గ్రామ సేవా సమితి



**సత్యమేవ జయతే/హత్నూర:** హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నర్సింలు(65) అరోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రెడ్డి ఖానాపూర్ గ్రామా సేవా సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న కుటుంబానికి సేవా సమితి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. వడ్ల నర్సింహులు మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సారెస్పీ ఉద్యోగులు



సత్యమేవ జయతే - సుల్తానాబాద్

సుల్తానాబాద్ : రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఎస్సారెస్పీ ఉద్యోగులు బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ ఘటన సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణ మూర్తి కథనం ప్రకారం.. ఎస్సారెస్పీ కార్యాలయంలో డివిజన్ సిక్స్ సూపరిండెంట్ శ్రీధర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్, రికార్డు అస్టెంట్ ఇజాజ్ పనిచేస్తున్నారు.

అయితే రికార్డు అసిస్టెంట్ ఇజాజ్ ఇటీవల లీవ్ తీసుకున్నారు. దాన్ని ధృవీకరించేందుకు సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ ఇద్దరు రూ.20 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఇజాజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా ఈ మేరకు దాడులు నిర్వహించి పకడ్బందీగా వారిని పట్టుకుని ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

# మంథని సబ్ రిజిష్టార్ పై నాన్ బెయిలబుల్ కింద నమోదు

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా మంథని ఇంచార్జి సబ్ రిజిష్టార్ ముజిబర్ రెహ్మాన్ పై మంథని పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. స్థానికుల కథనం ప్రకారం.. మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకల గూడెం లోని ఎస్ఆర్ కె అపార్ట్మెంట్ ఏరియాలోని పడావు పడ్డ భూమి ఉంది. దానినిని ప్రభుత్వ భూమా లేక పట్టా భూమా అని నిర్దారణ చేయకుండానే, ఎటువంటి లింక్ దస్తావేజులు లేకుండానే, సర్వే నంబర్ పేర్కొనకుండా, రేకుల షెడ్ ఉన్న స్థలాన్ని ఖాళీ స్థలంగా పేర్కొన్నారు.

ప్రభుత్వ, మున్సిపల్ అదాయానికి గండి కొట్టి కొందరు పక్కనే ఉన్న తమ ఇంటి నంబర్ వేసి బహిరంగ మార్కెట్ లో దాదాపు రూ.50 లక్షల విలువ చేసే రెండు గుంటలకు పైగా ఉన్న విలువైన స్థలాన్ని రెండు గిఫ్ట్ డీడ్ ల పేరిట మంథని సబ్ రిజిష్టార్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం పై ఈ కేసు నమోదైంది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లపై జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లగా మంథని మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంతకుముందే పెద్దపల్లి కలెక్టర్ విచారణ జరిపించి మంథని సబ్ రిజిష్టార్ ముజిబర్ రెహ్మాన్ ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా ఉండడమే కాకుండా విధులలో మోసపూరితంగా, దురుద్దేశ్య పూర్వకంగా విధులు నిర్వహించినందుకు, రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత కూడా రెవెన్యూ శాఖకు అట్టి భూమిపై వివరాలు కోరడం, ఆ తర్వాత అట్టి గిఫ్ట్ డీడ్ దస్తావేజుల రద్దుకు చలాన్, రద్దు దస్తావేజు తయారు చేయడంతో పాటు భాధ్యతయుతమైన ప్రభుత్వ అధికారి అయి ఉండి సమస్యలను సృష్టించినందుకు కేసు ఫైల్ చేయవలసిందిగా పెద్దపల్లి కలెక్టర్ మెమో ఇచ్చారు.

దీంతో స్పందించిన కమిషనర్ ఎన్ మనోహర్ మంథని సబ్




రిజిస్ట్రార్ పై కేసు నమోదు చేయాలని ఈనెల 16న లేఖ నంబర్ %ూ%1/06/2025 ప్రకారం మంథని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా గా అదేరోజు మంథని సబ్ రిజిష్టార్ ముజిబర్ రెహ్మాన్ పై భారతీయ న్యాయ సంహిత 316(2),318(4) నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు నమోదైనప్పటికీ రిజిస్టర్ మాత్రం ప్రతిరోజూ విధులకు హాజరు కావడం, పలు దస్తావేజులు కూడా రిజిస్ట్రేషన్ చేయడం విశేషం. ఇదిలా ఉండగా రిజిష్టార్పై కేసు నమోదు విషయం ఆలస్యంగా వెలుగు వచ్చింది.

సబ్ రిజిస్ట్రార్ ను అరెస్టు చేయాలి..

అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన యవ్వారంలో ప్రభుత్వాన్ని మోసం చేసి,ప్రభుత్వ అదాయానికి గండి కొట్టి, తప్పుడు సమాచారంతో గిఫ్ట్ డీడ్ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన, చేసుకొన్న, బాధ్యులైన వ్యక్తులను కూడా కేసులో నిందితులుగా చేర్చాలని, కేసు నమోదు అయిన సదరు సబ్ రిజిష్టార్ను వెంటనే అరెస్ట్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది ఇనుముల సత్యనారాయణ డిమాండ్ చేశారు. అట్టి స్థలంలో మున్సిపల్, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఎవరికీ సంబంధం లేని అట్టి స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

# ఎనాల్టీలు వేయడం మా అభిమతం కాదు, మీ రక్షణే మా ధ్యేయం..నిజామాబాద్లో పోలీసుల స్పెషల్ డ్రైవ్



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య జిల్లాలో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించేందుకు బుధవారం నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్, సివిల్ పోలీస్ సిబ్బందితోపాటు స్పెషల్ పార్టీ బలగాలతో తనిఖీలు నిర్వహించారు.

ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో, ట్రాఫిక్ ఎస్ఐ సుమన్ హెల్మెట్ లేని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. వాళ్లలో మార్పు కోసం తనిఖీలలో పట్టుబడిన వెంటనే వాహనదారులతో తక్షణమే హెల్మెట్ కొనిపించి అక్కడి నుండి వాహనదారుడిని పంపిస్తున్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఆవశ్యకత మీద వాహనదారులకు అవగాహన సైతం కల్పిస్తున్నారు. పెనాల్టీలు వేయడం మా అభిమతం కాదు, మీ రక్షణే మా ధ్యేయమని వాహనదారులకు పోలీసులు వివరిస్తున్నారు.


# నిరాధార వార్తలపై బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ధర్నా

సత్యమేవ జయతే - బోధన్

బోధన్ : గత రెండు రోజులుగా ఓ పత్రికతో పాటు, యూట్యూబ్ ఛానల్లో ప్రచురితమైన నిరాధార ఆరోపణలు ఖండిస్తూ బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం మున్సిపల్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ తో పాటు ఏ ఈ శ్రీనివాస్ లపై నిరాధార వార్తలు రాయడానికి వారు తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఏఈలు శ్రీనివాస్, ముఖయ్యర్ మాట్లాడుతూ కమిషనర్, ఏఈ, సిబ్బంది ఏవైనా అక్రమాలకు పాల్పడితే ఆధారాలతో వార్తలు రాయాలని కోరారు. నిరాధార వార్తల కారణంగా తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేయడమే తప్ప ఇంకోటి కాదని అన్నారు. ఇలాంటి వార్తల వల్ల తమతోపాటు తమ కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులకు గురవుతారని, దీంతో పనులు చేయడంలో ఇబ్బందిగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుష్ప్రచారాలు వల్ల తాము ప్రజలకు సరైన సేవలు అందించలేక పోతామని వారు అన్నారు.

తాము తప్పులు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమే అని వారు స్పష్టం చేశారు. మరోమారు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడితే పెన్ డౌన్ నిర్వహించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఉద్యోగులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేష్, ఏఈలు శ్రీనివాస్, ముఖయ్యర్, తో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.




# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి : జలాల్



సత్యమేవ జయతే కొత్తగూడెం కొత్తగూడెం : అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హత లేని వారిని ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని సేవ్ కొత్తగూడెం %-% సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ హెచ్చరించారు. పట్టణంలోని పాత కొత్తగూడెంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 807 మందికి ఇంటి స్థలాలను మంజూరు చేసిందని, వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం ఇందిరాగాంధీ విగ్రహం ముందు స్థల లబ్దిదారులతో కలిసి కండ్లు మూసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడుత సర్వే పేరుతో అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, రామయ్య, సరోజ నిరోశా, రాజా, హైమద్, సికిందర్, ఖాదర్, బన్సీ పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 24 ఏప్రిల్ 2025

# గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి : కలెక్టర్ పి. ప్రావీణ్య




సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : ఐదేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమాధికారి జె. జయంతి అధ్యక్షతన నిర్వహించిన పోషణ పక్షం ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలంటే జిల్లాలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళికబద్ధంగా లబ్ధిదారులకు అందాల్సిన సేవలు సకాలంలో అందించాలని, లోపపోషణ లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.

అంగన్వాడీ కేంద్రం ద్వారా అనుబంధ పోషకాహారం, ఆరోగ్యం, పోషకాహార విద్య, ప్రీస్కూల్ విద్య, రోగనిరోధకత, రెఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలు తదితర సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోషణ పక్వాడ 2025 ఉద్దేశాలకనుగుణంగా మొదటి వంద రోజులపై దృష్టి సారించాలని, గర్భిణి దశ నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు1000 రోజులుగా పరిగణించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం రోజున (జనవరి 24) ఆడ పిల్లలకు జన్మ నిచ్చిన ఐదుగురు చిన్నారులను, తల్లి తండ్రులకు తివాచి పరచి ఘనంగా స్వాగతించి కలెక్టర్ సన్మానించారు. అలాగే చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణిలకు సీమంతం కార్యక్రమాలు చేపట్టారు.

ప్రీస్కూల్ పూర్తిచేసిన చిన్నారులకు కాన్వోకేషన్, సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆరుగురు లబ్ధిదారులకు పోస్టాఫీసు పాస్ పుస్తకాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీ బాయి, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఆయుష్ వైద్యులు డాక్టర్ మహేందర్, జిల్లా న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సరళ, సిడీపీఓలు విశ్వజ, స్వరూప, స్వాతి, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ టీ సుమలత, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వి.వెంకట్రాం, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఐసీపీఎస్ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ముస్కారుల దాడిని ఖండిస్తూ భారీ ర్యాలీ..



జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ముస్కారుల దాడిని ఖండిస్తూ భారీ ర్యాలీ.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ముస్లిం మైనార్టీలు, సిపిఎం, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లకు చెందిన నాయకులు కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి మౌనం వహిస్తు నిరసనలు చెయ్యడం జరిగింది.భారత దేశం లౌకిక దేశం, సర్వమతలకు పుట్టనిళ్ళు, దేశానికి 3రంగుల జెండాను కాపాడుకుందాం. దేశానికి రక్షించుకుందాం. ఉగ్రవాదం నశించాలి యూదులకు పాల్పడిన ఎంతటివారైనా వాడలోద్దు అన్నారు. దేశ విదేశ పర్యాటకులపై వాహనాలపై దాడులకు పాల్పడ్డారు. కాల్పుల్లో 38మంది చనిపోయారు.అనేక మంది గాయపడ్డారు.అమర్నాథ్ యాత్రకు లక్షల మంది హాజరౌతారు. దేశ భద్రత బలగాలు కట్టుదిట్టం చెయ్యాలి. ఈ లాంటి దాడులకు పాల్పడినా వారిని సహకరించిన వారిని కటినంగా శిక్షించాలని అన్నారు. మన దేశం పై కుట్రలు పన్నుతున్నారని వదలొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆర్ టీ ఓ కమిటీ సభ్యులు ఎర్రవల్లి జాఫర్, జాకీర్ ఇస్లామిక్ హిందూ నాయకులు,వాక్ బోర్డ్ సబ్బులు ఎగ్బోల్ ,రఫ్ఫిక్, షకీల్ ,జహంగీర్, రహీం కయ్యుం యజాజ అయ్యుబి జంగీర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే, చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు.



### ముల్టీ జోన్ -XX ఐజిపి, పి.సత్యనారాయణ.

సత్యమేవ జయతే, సంగారెడ్డి
జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా, జిన్నారం గ్రామంలో శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ఉన్న శివుని విగ్రహం ధ్వంసం అయిన విషయమై నిన్న తేది: 22.04.2025 నాడు సాయంత్రం జిన్నారం మండలంలో జరిగిన సంఘటనల పై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించగా విచారణ తెలిసిన విషయం ఏమనగా.. తేది: 19.04.2025 నాటి సాయంత్రం 5:24 గంటల సమయంలో కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహం గుట్ట పై నుండి క్రిందికి తోసివేయడంతో క్రిందపడిన శివుని విగ్రహం ధ్వంసం చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు.
వివరాలలోనికి వెళితే నిన్న తేది: 22.04.2025 సాయంత్రం గేమ్స్ ఆడుకొని శివాలయం వైపు నుండి వస్తున్న మదర్సా విద్యార్థులను చూసిన కొందరు స్థానికులు వారిని ప్రశ్నించిన అనంతరం శివాలయం వద్ద ధ్వంసమైన శివుని విగ్రహాన్ని చూసి, మదర్సా విద్యార్థులే ఈ పని చేసినట్లుగా భావించి, పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా కొంత మంది వ్యక్తులు పెద్ద సంఖ్యలో వెళ్ళి మదర్సా లో ఆస్థి నష్టం చేయడం జరిగిందని తెలిపారు.

వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని, గత 6 నెలల క్రితం సదాశివపేటలో ఓ గుడిలో ఆవులు ధ్వంసం చేస్తే, ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని, విచారణలో వాస్తవాలు రాబట్టి సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రజలందరూ మత సామరస్యం కలిగి ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఆయన సూచించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ఇలాంటి సంఘటనలు ఎదురైె నప్పుడు సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం అంధించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యల చేసినా, సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టినా చట్టరిత్య కఠిన చర్యలు ఉంటాయని ఐజి హెచ్చరించారు. ఆ సంఘటనలో అనవసర రూమర్స్ ప్రచారం చేసి, ప్రజా శాంతికి విఘాతం కలిగించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమస్యను జటిలం కాకుండా త్వరితగతిన స్పందించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధికారులను, సిబ్బందిని ఐజి అభినందించారు.ఈ పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడిని సమస్త సమాజం ఖండించాలి : సీపీఎం

ఉగ్రవాదుల దాడిని సమస్త సమాజం ఖండించాలి : సీపీఎం
సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్
నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దాడులను వ్యతిరేకిస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల చేసినది దుర్మార్గపు దాడి అని, సమస్త సమాజం ఈ దాడిని ఖండించాలని, ఇలాంటి విద్రోహ చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ఇంటెలిజెన్స్ వైఫల్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తుందని, ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కరికి ఐదు కోట్ల రూపాయలు




నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్, జిల్లా నాయకులు నాగపూర్ మధు, యాదయ్య, సురేష్, మల్లికార్జున్ తదితరులు

## భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



సత్యమేవ జయతే - ఖమ్మం
ఖమ్మం : భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో తెలంగాణ భూ భారతి, భూమి హక్కుల చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్వే చేసి భూముల సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. త్వరలో కోర్టులు కూడా వస్తున్నాయని, తక్కువ సమయంలో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. సాదా బైనామాలలో ఉన్న భూములు కూడా సర్వే జరిపి క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ నరసింహారావు, తాసీల్దార్ రాంబాబు, ఏడిఏ విజయ్ చంద్ర, ఏఓ సాయిదీక్ష, కమిషనర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## పుస్తకాలే నిజమైన మార్గదర్శకులు :అడ్డిగా శ్రీనివాస్




సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : సెల్ ఫోన్ వద్దు-పుస్తకం ముద్దు అని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అడ్డిగా శ్రీనివాస్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో బుధవారం కేంద్ర గ్రంథలయ మెంబర్, లైబ్రరీ సైన్సు విభాగాధిపతి డాక్టర్ బి.రాధికరాణి అధ్యక్షతన నిర్వహించిన 'వరల్డ్ బుక్ అండ్ కాపీ రైట్స్‌డే' సందర్భంగా గ్రంథాలయ పాఠకులను ఉద్దేశించి ప్రసంగిచారు. రోజురోజుకు పుస్తక పఠనం తగ్గిపోతుందని, పుస్తకాలే నిజమైన మార్గదర్శకులు అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికీ పుస్తకాన్ని మరువవద్దన్నారు. కేవలం తరగతికి సంబంధించిన పుస్తకాలే కాకుండా వివిధ అంశాలు, రంగాలపై ఉన్న పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. విజేతలందరు మంచి రీడర్‌లు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్లు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్‌తో పాటు విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్యాయత్నం.. కాపాడిన



సత్యమేవ జయతే - ములుగు
ములుగు : అప్పుల బాధతో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి మాటూరి సాంబయ్య అనే మిర్చి రైతు అప్పుల బాధ భరించ లేక మంగళవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురుగుమందు డబ్బా పట్టుకుని ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో నుంచి వెళ్లి పోయాడు. దీంతో సాంబయ్య భార్య 100 కు డయల్ చేయగా సమాచారం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ కానిస్టేబుల్స్‌ను అప్రమత్తం చేశాడు. కాగా, మిర్చి కల్లాం వద్ద పురుగు మందు డబ్బా పట్టుకొని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నిస్తుండగా పోలీసులు గుర్తించారు.

వెంటనే అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి అప్పుల బాధ కోసం ఆత్మహత్య చేసుకుని నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మాటూరి సాంబయ్య ఈ ఏడాది రెండు ఎకరాల్లో మిర్చి సాగు చేశాడు. గత ఏడాది కూడా రెండున్నర ఎకరాలు మిర్చి సాగు చేయగా నష్టం వాటిల్లింది. వరుసగా రెండు సంవత్సరాల నుంచి మిర్చి పంట నష్టపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

### పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను:వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....జమ్ము కశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్, బైసరన్ వ్యాలీ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దాడి గురించి తెలిసి మనసు చలించిపోయింది. ఈ ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబాలకు భగవంతుడు అండగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. బాధితుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలి అలాగే ఇంతటి క్రూరమైన చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను..

# ఏప్రిల్ 30న తాండూర్ లో పూలే అంబేద్కర్ జన జాతర సభ ను జయప్రదం చేయాలి...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 30న ఉదయం 10 గంటలకు తాండూర్ లో జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభను నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపునిచ్చారుజి

బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కేవీపీస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన జాతర సభ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఉపాధ్యక్షులు, ఆర్ మహిపాల్ మాట్లాడుతూ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు.

మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు.నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముంచుతుందనివారు విమర్శించారు.దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఏళ్ల మెరుగుపడుతుందన్నారు

దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని




చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు.జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు.ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు.

ఏప్రిల్ 30 న ఉదయం 10 గంటలకుతాండూర్ లో జరిగే జన జాతరలో ఎం ఎల్ సి ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న గారు,కేవీపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు గారు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ గారులి మరియు సామాజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కళాకారులచే అట పాట మాట కార్యక్రమాలు,డప్పు లు కోలాటం ఇతర సంస్కృత కార్యక్రమంలు వుంటాయని అన్నారు.పెద్ద ఎత్తున ప్రజలు పుర ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణ లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్, ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారులి

## : గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాలి : ఎమ్మెల్యే విజయుడు



ఆలంపూర్ : గద్వాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, ఇంట్రా, వాటర్ గ్రిడ్ అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న కృష్ణ, తుంగభద్ర నదుల్లో ప్రస్తుతం నీటి నిల్వలు ఎంత మేర ఉన్నాయని, వాటి ద్వారా గ్రామాలకు వేసవిలో నీరు అందించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లు ఏంటని ఆరా తీశారు.


నదుల్లో నీటి నిల్వలు తగ్గే నేపథ్యంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. డెడ్ స్టోరేజ్‌కి నీరు చేరుకున్న క్రమంలో అవి కలుషితమయ్యే అవకాశం ఉందని, ప్రత్యేక దృష్టి పెట్టి ఫిల్టరైజేషన్ పకడ్బందీగా చేయాలని సూచించారు. సాధారణ సమయంలో కూడా నీటి కష్టాలు ఎదుర్కొనే గ్రామాలు, ఈ వేసవిలో మరింత ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని, వాటి పై దృష్టి పెట్టి నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.ఇప్పటిదాకా అధికారులు చేసిన ఏర్పాట్లు ఎలా అమలవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నీరు అందించటంలో నిర్లక్ష్యం చేయవద్దని, ఎలాంటి అవరోధాలు ఎదురైనా, అవసరాలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ అధికారులు వెంకటరమణ, శ్రీధర్ రెడ్డి,పరమేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్సీ కవిత

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లాలో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు.

గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏటా ప్లీనరీలు జరుపుకుంటున్నా.. ఈ రజతోత్సవ సభ ప్రత్యేకమైందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ఉద్యమ, బీఆర్ఎస్ పాలనా కాలాన్ని ప్రజలంతా నెమరేసుకునేలా ఈ సభ ఉండబోతుందని చెప్పారు. ఈ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతిఒక్కరూ వరంగల్ సభకు రావాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ జరగనుందని చెప్పారు.పెద్దపల్లి



కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిసి, మామిడికాయలు రాలి రైతులు నష్టపోతుంటే ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలకు రైతులు నష్టపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందజేశామని గుర్తుచేశారు. మరి కాంగ్రెస్ పార్టీ రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జై తెలంగాణ అనలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ వచ్చాక కూడా జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి ఉండటం, మంత్రివర్గం ఉండటం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. జై సోనియమ్మ అనుడే తప్ప జై తెలంగాణ వాళ్ల నోటిలోనుంచి రాదని విమర్శించారు. ఆ మాట రానంతసేపు వాళ్లు తెలంగాణ గురించి ఆలోచించరని అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లాభాల వాటాలో సగం డబ్బులు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. వాళ్లను చూస్తుంటే ఇంటిపనికైనా, ఒంటిపనికైనా మనోడు ఒక్కడు ఉండాలని అనిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉచితంగా అవయవ మార్పిడి.. 'గాంధీ'లో నోడల్ కేంద్రం ఏర్పాటు

సత్యమేవ జయతే - సికింద్రాబాద్

సికింద్రాబాద్ : పేద రోగులకు ఉచితంగా అవయవ మార్పిడి చేసేందుకు గాంధీ ఆసుపత్రి సిద్ధమవుతుంది. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయానికి అవయవ మార్పిడి కేంద్రం జీవం పోయనుంది. కార్పొరేట్ ఆసుపత్రుల తరహాలో నిర్మించిన ఆరు థియేటర్ల నిర్మాణపు పనులు 95శాతం పూర్తయి అతి త్వరలోనే ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. గాంధీ అసుపత్రిలో నోడల్ అవయవదాన మార్పిడి కేంద్రాన్ని రూ.35 కోట్లతో నెలకొల్పేందుకు 2022లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తుల వంటి అవయవ మార్పిడి కోసం రూ.లక్షల్లో అప్పులు చేసి కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవయవమార్పిడిలు చేయించుకోవడం గమనించిన కేసీఆర్ అవసరమైన ప్రతి పేదోడికి ఉచితంగా అవయవమార్పిడి సేవలందించాలని నిర్ణయించారు.

నాటి వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గాంధీ ఆసుపత్రిలోని 8వ అంతస్తులో అవయవమార్పిడి కేంద్రం ప్రారంభించేందుకు వెనువెంటనే రూ.35 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతానికి 95శాతం పనులు పూర్తికాగా మరో పదిహేను రోజుల్లో గాంధీలోని అవయవమార్పిడి కేంద్రం అందుబాటులోకి రానున్నది.

అధునాతన పద్ధతిలోఆరు థియేటర్లు..

అవయవాల మార్పిడికోసం ఆరు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. ఒకేసారి మూడు వివిధ రకాల అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. పీజీ విద్యార్థులకు వైద్యవిద్యలో భాగంగా ఆపరేషన్ థియేటర్‌లో నిర్వహించే అవయవ మార్పిడి చికిత్సను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేలా ఏర్పాటు చేశారు. వీటిల్లోనే నేరుగా దాత నుంచి గ్రహీతకు అవయవాన్ని అమర్చనున్నారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మేము ఐక్యంగా నిలుస్తాము కేటి దొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి. కొవ్వొత్తుల నివాళి



జోగులాంబ గద్వాల జిల్లా // (కేటి దొడ్డి 23 ఏప్రిల్)పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ, కేటి దొడ్డి మండలంలో కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు టిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణరెడ్డి న్యాయం. ప్రతిఘటన. ఐక్యత -బిఆర్ఎస్ నాయకులు పహల్గామ్ అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల నివాళి కార్యకర్తల సమావేశానికి ముందు, బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వరకు గంభీరమైన కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు, ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.

ేటి బిఆర్ఎస్ నాయకులు మరియు మద్దతుదారులతో కలిసి,

పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం - మేము ఖండిస్తున్నాము. మేము ప్రతిఘటిస్తున్నాము. మేము ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తాము. అని తెలియజేశారు గాజుల కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కవాతు సంఘీభావం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన మరియు న్యాయం కోసం అని పిలుపునిచ్చింరు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...

జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గామ్ లో నిన్న జరిగిన ఉగ్ర దాడిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం జమ్మూకాశ్మీర్ అందమైన పర్యటక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరం ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి దాడిలో మరణించిన కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాం గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలి అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం అందుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నది దానికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి సమయంలో దేశ ప్రజలు అందరూ ఒకటై బాధ్యత కుటుంబాలకు అండగా నిలవాలని కోరుతున్నాం...

## కాకినాడ జిల్లా,పిఠాపురం నియోజకవర్గం లోని మల్లం గ్రామం లోని అంబేద్కర్ నగర్ లో జరిగిన దారుణ ఘటనను ఖండిస్తూ మల్లం గ్రామం పర్యటన బహుజన సేన బృందం,



సత్యమేవ జయతే - పిఠాపురం

పిఠాపురం : చనిపోయిన పల్లపు సురేష్ బాబు కుటుంబాన్ని,వారి దుర్భర పరిస్థితిని చూసి, ఇల్లు లేక బ్యానర్ బట్టలు కట్టుకొని జీవిస్తున్న పేదరికాన్నిచూసి చెలించిపోయిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు గారు. వీరి కుటుంబ సభ్యులకు ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని, 50 లక్షలు ఎక్స్గ్రేషియని, ప్రభుత్వ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని వీరు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సహాయం, పవన్ కళ్యాణ్ గారు స్పందించాలని వీరు డిమాండ్ చేశారు. ఇంతవరకు సాంఘిక బహిష్కరణకు గురైన గ్రామాన్ని డీఎస్పీ స్థాయి అధికారి గానీ, కలెక్టర్ గారు గానీ, సందర్శించకుండా స్పందించకపోవడాన్ని వారి నిర్లక్ష్యానికి కుల అహంభావానికి ఇది నిదర్శనమని వీరు దుయ్యబట్టారు.

కనీసం పవన్ కళ్యాణ్ గారు ఈ విషయం పట్ల విచారణకు ఆదేశించకపోవడం చాలా హేయమైన చర్య అని, ఎక్కడో అన్నమయ్య జిల్లాలో పులి చనిపోతే స్పందించిన డిప్యూటీ సీఎం గారు, ఇక్కడ దళితులు చనిపోతున్న బహిష్కరణకు గ్రామాలు గురి అవుతున్న పట్టించుకోకపోవడాన్ని సనాతన ధర్మం అనాలా అని వీరు విమర్శించారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అంటే, రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీలపై దాడుల పట్ల ఏమాత్రం స్పందిస్తారని వీరు ఆయనను ప్రశ్నించారు.

మల్లం గ్రామ పర్యటనలో.. అక్కడి అంబేద్కర్ కాలనీ యువతతో పెద్దలతో మమేకమై వీరు మాట్లాడి జరిగిన సంఘటనలను కులంకుషంగా తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వీరి కోసం రావాల్సిన సహాయం పొందేంత వరకు బహుజనసేన వీరి కోసం పోరాటం చేస్తుందని పల్లపు సురేష్ కుటుంబానికి హామీ ఇచ్చారు.. మల్లం గ్రామ పర్యటనలో బహుజనసేన బృందం.. రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మూడే రూపక్ నాయక్, భాను ప్రకాష్ వర్మ, హరి నాయక్ పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 24 ఏప్రిల్ 2025

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల ధర్నా




సత్యమేవ జయతే - ఇల్లందు

ఇల్లందు : ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇల్లెందు స్థానిక కొత్త బస్టాండ్ సుందరయ్య స్థూపం నుండి గోవింద్ సెంటర్ మీదుగా ఎండీఓ, మున్సిపాలిటీ కార్యాలయాల ముందు సీపీఎం పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖాళీ బిందెలతో ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ దన్‌సింగ్, మున్సిపల్ మేనేజర్ అంకుశావళికి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం పార్టీ నాయకుడు ఆలేటి కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు చిత్తశుద్ధి చూపకపోవడం సమంజసం కాదన్నారు. సీఎస్పీ బస్తీ రాజీవ్‌నగర్ శివారు గుడిసె వాసులకు ఇంటి నంబర్లు, త్రాగునీరు, కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు పైలెట్ ప్రాజెక్ట్ కింద పూబెల్లి ఎంపిక చేసి అక్కడ అర్హులైన వారు 10 మందిని ఈ పథకం లోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. పూబెల్లి గ్రామంలో దళారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు దాన్ని నిలువరించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించాలని వారు కోరారు.

పూసపల్లి ఓసీ ఎక్సటెన్షన్ పేరుతో అక్కడ ఇండ్ల నిర్మాణాన్ని, చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయకుండా సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఇక్కడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తుందని, నిర్వాసితులకు 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని వారు కోరారు. తిలక్ నగర్, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, డ్రైనేజీ, పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధి దీపాలు అమర్చాలని, మండలం, పట్టణంలో కోతులు, కుక్కలు, పందులు, దోమల బెడద నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, సుల్తాన, ఆలేటి సంధ్య, మాదరపు వెంకటేశ్వర్లు, కోడెం

# పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం :



సత్యమేవ జయతే - మెదక్

మెదక్ : గ్రామపంచాయతీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘటితంగా పోరాట చేద్దామని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన బచ్చన్నపేట గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల సాధనకు ఉద్యోగులు, కార్మికులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా మల్టీపర్పస్ విధానంతో అన్ని కేటగిరీలో ఉద్యోగులు నానా ఇబ్బంది ఎదుర్కొంటు న్నారన్నారు. చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పెట్టి చాకలి చేస్తున్న వారికి సరైన గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జీవో 51 రద్దు అయితేనే గ్రామాల్లో ఎవరి పనులు వారు చేసుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఉద్యోగులు ఏకతాటి పైకి వస్తేనే సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, ప్రచార కార్యదర్శి కాళ్ళ ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ కొమురెల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి బాబు గౌడ్, మండల అధ్యక్షులు టేకులపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల కోశాధికారి నాగయ్య, సంఘం నాయకులు దయాకర్, కిష్టయ్య, దేవయ్య. అశోకు, శీను, రాజు, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# నిమ్స్‌లో పటాకులు నిజమే

**నిమ్స్‌లో పటాకులు నిజమే**

**ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పటాకులను తాను చూశానంటూ డైరెక్టర్‌కు వైద్యాధికారి ఫిర్యాదు**

**- ఆ వీడియోలు తానే తీశానంటూ ఏసీపీకి వాంగ్మూలం**

**- నలుగురు ఆరోగ్యశ్రీ సిబ్బందిని విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు**




- అమాయకులపై నెట్టివేసేందుకు ప్రయత్నాలా%%?

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : నిమ్స్‌లో పటాకుల కేసు రోజుకో మలుపుతిరుగుతోంది. ఈ నెల 19న నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలోని ఐదో అంతస్తులోని ఆడిటోరియంలో అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకోవడం విదితమే. అయితే ఇదే ఘటనలో ఆసుపత్రిలో పటాకులు సైతం బయట పడటంతో దవాఖానలోని భద్రతా వైఫల్యం వెలుగు చూసింది. ఇప్పటికే ఈ ఘటనలపై పంజాగుట్ట పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తుండగా, అగ్ని ప్రమాదానికి మాత్రం సిగరెట్లు, బీడీలే కారణమని ధృవీకరించారు. ఇక పటాకుల కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా వాటిని మాయం చేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీనికి తోడు ఐదో అంతస్తులో కనీసం సీసీ కెమెరాలు లేకపోవడంతో ఈ కేసును ఎటు తేల్చాలో అర్థం కాక పోలీసు అధికారులు తలలుపట్టుకొని కూర్చోగా ఓ అధికారి ఇచ్చిన వాంగూల్మం వారి కేసుకు బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కేసులో పురోగతి వచ్చినైట్లెంది.

ఆస్పత్రుల్లో పటాకులు చట్టవిరుద్ధం%

%పటాకులకు చట్టాలు పలు పరిధులు ఉంచాయి. అసురక్షితమైన పద్ధతుల్లో వాటిని భద్రపర్చవద్దు. నిబంధనలకు లోబడి ఆస్పత్రులు, విద్యాలయాల్లో పటాకులను ఉంచకూడదు. ఎక్స్‌ప్లోజివ్ రూల్స్-2008 ప్రకారం.. ఆస్పత్రులు ప్రొటెక్టెడ్ వర్క్ పరిధిలోకి వస్తాయి. అంతేకాకుండా దవాఖానల్లో పటాకులు కాల్చడం కూడా తప్పవుతుందంటున్నారు. అలాంటిది ఆసుపత్రిలో పటాకులు నిల్వ ఎలా ఉంచుతారన్నారు. ఈ విషయాలను సదరు వైద్యాధికారి డైరెక్టర్‌కు ఇచ్చిన లేఖలో పొందుపర్చడం గమనార్హం.

ఆ వీడియోలు నిజమే%

%నిమ్స్ ఆడిటోరియంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన సమయంలో దానికి ఆనుకొని ఉన్న ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పటాకులు దర్శనమిచ్చాయి. నిమిషాల వ్యవధిలోనే దానికి సంబంధించిన ఆ వీడియోలన్నీ ప్రసార మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు అక్కడికి చేరుకోగా, గంటల వ్యవధిలోనే అవి మాయయ్యాయి.

కాగా, అవన్నీ ఫేక్ వీడియోలని తేల్చే పనిలో నిమ్స్‌లోని ఓ వైద్యాధికారి ఉండగా, ఆ వీడియోలు తానే తీశానంటూ మరో వైద్యాధికారి నిమ్స్ డైరెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడమే కాకుండా.. నేరుగా పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు వెళ్లి పోలీసు ఉన్నతాధికారికి సైతం వాంగ్మూలం ఇచ్చారు. దీంతో పటాకుల కేసులో కొత్త ట్విస్టు నెలకొంది. ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పటాకులున్నట్లు తనకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి వీడియోలను తీసి సాక్షాలను సేకరించానని సదరు అధికారి ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో అసలు దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నలుగురు సిబ్బందిని విచారిస్తున్న పోలీసులు

ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పటాకుల కేసులో వైద్యాధికారి ఇచ్చిన వాంగూల్మం పోలీసుల దర్యాప్తునకు బలం చేకూర్చింది. అయితే దీపావళికి ఎనిమిది నెలలు ఉండగానే ఇక్కడ పటాకులు స్టాకు చేసుకోవాల్సిన అసరం ఎవరికి వచ్చింది.. లేక గతేడాది పండుగ కోసం తెచ్చినవా%%.పెద్దల ఫంక్షన్ల కోసం ఎవరైనా తెచ్చి పెట్టుకున్నారా అన్నది ఇంకా తేలలేదు. సాధారణంగా నిమ్స్‌లోని పలు వార్డుల్లో సిబ్బంది నైట్ డ్యూటీలు సైతం చేస్తుంటారు.

అయితే అక్కడ పటాకులు రావడానికి ఆ సిబ్బందే కారణమై ఉంటారని భావించారేమే%% ఇప్పటికే ఓ వైద్యాధికారి ఆరోగ్యశ్రీ సిబ్బందికి కొన్ని ప్రశ్నలతో మల్టిపుల్ చాయిస్‌లో అకనాలెడ్జిమెంట్ లేఖలు సైతం అందించినట్లు సమాచారం. కాగా, ఈ కేసును కొందరు అమాయక సిబ్బందిపై నెట్టివేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నలుగురు ఆరోగ్యశ్రీ సిబ్బందిని మాత్రం పోలీసులు విచారిస్తుండగా, అసలు దొంగ ఎవరో పోలీసులు నిగ్గు తేల్చాల్సి ఉందంటున్నారు.

# రక్తదానం చేస్తే ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

రక్తం మన శరీరానికి ఇంధనం లాంటిది. ఒక వాహనంలో ఎంత నాణ్యమైన ఇంధనం పోస్తే ఆ వాహనం ఎంత నాణ్యంగా, మన్నికగా నడుస్తుందో, మన శరీరంలో ప్రవహించే రక్తం కూడా వ్యర్థాలు, టాక్సిన్లు లేకుండా శుభ్రంగా ఉండాలి. అప్పుడే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాలు రాకుండా ఉంటాయి. రక్తం మనకు ఇంధనంగానే కాక శరీర భాగాలకు పోషకాలను, ఆక్సిజన్‌ను అందించేందుకు కూడా ఉపయోగపడుతుంది. వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు వ్యాధి నిర్ధారణ కోసం ముందుగా రక్త పరీక్షలనే చేస్తారు. రక్తాన్ని పరీక్షించడం ద్వారా అనేక విషయాలు తెలుస్తాయి. ఇలా మన శరీరంలో రక్తం కీలకపాత్ర పోషిస్తుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది తమకు కావల్సిన రక్తం సరైన సమయానికి అందక ప్రాణాలను కోల్పోతున్నారు.

కొత్త శక్తి వస్తుంది..

పలు రకాల వ్యాధుల బారిన పడిన వారితోపాటు సర్జరీలు చేయించుకునే వారికి కూడా అధిక మొత్తంలో రక్తం అవసరం అవుతుంది. అందుకు గాను బ్లడ్ బ్యాంకులు పనిచేస్తాయి. కావల్సిన రక్తాన్ని అందిస్తాయి. అయితే రేర్ బ్లడ్ గ్రూప్స్ అయితే రక్తం లభించడం కష్టమవుతుంది. దీంతో రోగికి చికిత్స అందించడం, ప్రాణాలను నిలబెట్టడం కష్టమవుతుంది. కనుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని చెబుతుంటారు. అయితే రక్తదానం అంటే శరీరంలో ఉన్న శక్తిని అంతా కోల్పోయినట్లుగా కొందరు ఫీలవుతారు. కానీ ఇందులో ఎంత మాత్రం నిజం లేదు. ఎందుకంటే రక్తదానం చేస్తే శక్తిని కోల్పోరు సరికదా, కొత్త శక్తి వస్తుంది. అలాగే పలు లాభాలు కూడా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

హార్ట్ ఎటాక్స్ రాకుండా..

రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్తగా రక్తం తయారవుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. తరచూ రక్తదానం చేసేవారికి హార్ట్ ఎటాక్ లు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. కాబట్టి రక్తదానం చేస్తూ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే రక్తదానం చేయడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. కొందరికి రక్తం మరీ చిక్కగా ఉండడం వల్ల రక్తనాళాల్లో క్లాట్స్ ఏర్పడుతాయి. దీన్ని నివారించేందుకు రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతారు. అయితే ఇలాంటి వారు తరచూ రక్తదానం చేస్తుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రక్తం పలుచగా మారడమే కాదు, రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్ కరిగిపోతాయని, దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చని అంటున్నారు.

లివర్ ఆరోగ్యానికి..

రక్తదానం తరచూ చేయడం వల్ల శరీరంలో ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో కణాలు కొత్తగా ఏర్పడుతాయి. ఫలితంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. రక్తదానంతో క్యాన్సర్ ను అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తరచూ రక్తదానం చేసే వారి రక్తం శుభ్రంగా ఉంటుందని తేలింది. రక్తంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. అలాగే శరీరం డిటాక్స్ అవుతుందని అంటున్నారు. రక్తదానం చేస్తుంటే శరీరంలో ఐరన్ లెవల్స్ పెరుగుతాయి. దీంతో లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. రక్తదానం చేయడం వల్ల సుమారుగా 600 క్యాలరీల వరకు ఖర్చవుతాయని అధ్యయనాల ద్వారా తేలింది. అందువల్ల తరచూ రక్తదానం చేస్తుంటే అధిక బరువు తగ్గి బరువు నియంత్రణలో ఉంటుందని అంటున్నారు. కాబట్టి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, దీంతో ఆరోగ్యంగా కూడా ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# అకాల వర్షాల ఎఫెక్ట్.. హార్వెస్టర్లకు పెరిగిన డిమాండ్



సత్యమేవ జయతే - మెదక్


మెదక్ : కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వానలు బీభత్సం సృష్టిస్తూ రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నాయని తెలిసిందే. ఈదులుగాలులు, వడగండ్లతో పంట ఎక్కడ దెబ్బతింటుందోనన్న భయంతో పంట కోతకు రైతులు త ొ ం ద ్ ం ్ ప ్ డ ్ ు త ్ ు న ్ న ా ర ు .

మెదక్ జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో హార్వెస్టర్ యంత్రాలకు డిమాండ్ పెరిగింది. రైతులు రేటు మాట్లాడుకుని ముందుగా చెప్పినప్పటికీ హార్వెస్టర్ల యాజమానులు మాత్రం పరిస్థితులకు అనుగుణంగా ఏదో కారణం చెబుతూ ఉన్నారు. ఎక్కడ డబ్బులు ఎక్కువ ఇస్తే అక్కడికి హార్వెస్టర్ యంత్రాలను కోతకు పంపిస్తున్నారు.

ఇక రైతులు చేసేదేమి లేక యజమానులు చెప్పిన ధర చెల్లించాల్సి వస్తున్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో టైర్ హార్వెస్టర్‌కు గంటకు రూ.2200, చైన్ హార్వెస్టర్‌కు రూ.2600ల
ు చెల్లించాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు.

# వాదాస్పద స్థలంలో అక్రమ నిర్మాణం.. అధికారుల తీరుపై మండిపడుతున్న బాధితులు

**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ : ఓ స్థలం విషయంలో డబుల్ రిజిస్ట్రేషన్ వివాదంగా మారింది. ఆ స్థలం విషయంలో ఇరువర్గాల భిన్నాభిప్రాయాలపై కోర్టులో కేసు నడుస్తుంది. అయితే ఆ స్థలంలో ఓ వర్గానికి చెందిన కొంతమంది రాత్రికి రాత్రి అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులకు పూనుకున్నారు. మరో వర్గానికి చెందిన బాధితుడు రాజ్ కుమార్ అక్రమ షెడ్డు నిర్మాణ పనులను అడ్డుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ నరసింహకు ఇవాళ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో మాట్లాడుతూ.. జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్డు మార్గంలో మయూరి బార్ వెనకాల సర్వే నెంబర్ 16లో గత కొన్నేళ్ల కిందట సుమారు 13 వందల గజాల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. అయితే జీడిమెట్ల ప్రాంతానికి చెందిన కొంతమంది భూఆక్రమణదారులు తప్పుడు పత్రాలు సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేయించుకొని స్థలాన్ని కబ్జా చేసేందుకు పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయం కోర్టులో వివాదంగా మారిందని, అయితే ఇటీవల భూ కబ్జాదారులు తన స్థలంలో అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారన్నారు.

దీనిపై పోలీసులకు, అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగడంలేదని బాధితులు వాపోయారు.

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపడితే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నించారు. ఇదే విషయంపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారిని వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెబుతూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నాడని.. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను నిలిపివేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

# నార్సింగి పోలీస్ స్టేషన్‌కు అఘోరి శ్రీనివాస్




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా మాయ మాటలు చెప్పి పలువురిని మోసగిస్తున్న ఓ అఘోరిని బుధవారం నార్సింగ్ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో తిరుగుతున్న అఘోరి శ్రీనివాసను బుధవారం తెల్లవారుజామున నార్సింగ్ పోలీసులు అక్కడ అరెస్టు చేశారు. అనంతరం అఘోరిని నార్సింగ్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి ఏసిపి జీవి రమణ గౌడ్ సమక్షంలో విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. పూజల పేరుతో ఓ మహిళ నుండి రూ. 10 లక్షలు కాజేసి మోసం చేసిన కేసులో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే అఘోరి మోసాల పట్ల ఆధారాలు సేకరించిన పోలీసులు.. అతని ద్వారా మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే నార్సింగ్ పోలీసులు ఆశ్రయించాలని సూచించారు.

# ఫ్లాట్ అవ్వాల్సిందే!





కొన్ని దుస్తులు, ఇంకొన్ని ఆభరణాలు, మరికొన్ని యాక్సెసరీస్.. చూడగానే ఫ్లాట్ అయిపోతాం. మనవే అనిపించుకునేదాకా కుదుటపడదు మనసు. కానీ ఎప్పుడూ మనమే ఫ్లాట్ అవ్వడం కాదు, మనకోసం ఫ్లాట్ అయిపోయే నగలూ ఉన్నాయి. అవే.. 'ఫ్లాట్ చెయిన్ నెక్లెస్'లు. విభిన్న పెండెంట్లు, రకరకాల డిజైన్లతో తయారవుతున్నాయీ కంఠాభరణాలు అందంగా ఉండటం, విభిన్నంగా కనిపించడం%ా% కొత్త నగకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలు. ఈ రెండూ ఉంటేనే మహిళాబోర్డు పరీక్షలో మంచి మార్కులు పడతాయి ఆభరణానికి. అప్పుడే వాటి కరిక్యులమ్ వీటాకి బలం కూడా. మలి రౌండ్‌లో నెగ్గుకొచ్చి మార్కెట్ జోరును అందుకునే అవకాశమూ వాటికే. అచ్చంగా ఆ అర్హతలన్నీ ఉన్నాయి ఫ్లాట్ మెష్ చెయిన్ నెక్లెస్‌లకు. మెడను అలంకరించే గొలుసు పల్చగా, వెడల్పుగా ఉండటం ఇందులోని ప్రత్యేకత. అంటే సాధారణంగా మనం చూసే గొలుసుల్లా గుండ్రం గానో, డిజైన్లతో ఉబ్బెత్తుగానో కాకుండా.. చదరంగా ఉండటం వల్ల ఇవి ఫ్లాట్ నెక్లెస్‌లు అయ్యాయన్నమాట. పై మెడకు పెట్టుకునేలా చోకర్ తరహాతో పాటు, ఇంకాస్త కిందికి ధరించే నెక్లెస్‌లా కూడా రూపొందుతున్నాయి. సాదా చెయిన్‌కు పెద్ద పెండెంట్%ా% దానికి సరిపోయే జుంకాలతో వచ్చేవి కొన్నయితే, గొలుసు మీద మామిడి పిందెలు, పువ్వుల్లాంటి బంగారు మోటిఫ్స్‌తో వచ్చేవి మరికొన్ని. లాకెట్లలో సంప్రదాయ డిజైన్లలో కనిపించే నెమళ్లూ, లక్ష్మీదేవి రూపుల్లాంటివీ ఉంటున్నాయి. బంగారంలో వజ్రాలు, రత్నాలు, ముత్యాలు పొదిగి చూడముచ్చటైన డిజైన్లలో దొరుకుతున్నాయి కూడా. చెయిన్ వెనుక హుక్ పెట్టుకునే భాగంలో డిజైన్లు వచ్చేలా ప్రత్యేకంగానూ తయారు చేస్తున్నారు. ఫ్లాట్ నెక్లెస్ మిమ్మల్నీ ఫ్లాట్ చేసిందా?

చిన్న యసులోనే పెండ్లి. పెద్ద చదువు ఆలోచనకు బ్రేక్ పడింది. ఇల్లు, భర్త, పిల్లలే లోకంగా బతికింది. ఆరేండ్ల తర్వాత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. తిరిగి చదువు కొనసాగించింది. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు పాఠాలు బోధించింది. ట్యూటర్‌గానూ పనిచేసింది. అయినా, ఎదుగూ బొదుగూ లేని జీవితం. ఆదాయం విషయంలోనూ అంతులేని అసంతృప్తి. వ్యాపారం చేద్దామన్నది ఒకప్పటి కల. కానీ ఆర్థిక పరిస్థితులు అడ్డొచ్చాయి. అన్ని తలుపులూ మూసుకుపోయి, అన్ని ఆశలూ ఆవిరైపోయి.. తన ఉనికే ప్రశ్నార్థకమైందని బాధపడుతున్న సమయంలో 'దళిత బంధు' కాంతిరేఖలా కనిపించింది. 'వీ హబ్' ఆమెను పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన నీరేటి మౌనిక విజయ ప్రస్థానమిది. %కొన్ని జీవితాల్లో సినిమాలను తలపించే మలుపులు ఉంటాయి. స్ఫూర్తి కథనాలను గుర్తుకుతెచ్చే విజయాలూఉంటాయి. తనకంటూ ఓ రోజు వస్తుందనీ, దర్జాగా వ్యాపారం చేసుకుంటాననీ నీరేటి మౌనిక కలలో కూడా ఊహించి ఉండదు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ తన స్వగ్రామం. చిన్నతనంలోనే పెండ్లయింది. అప్పటికి తను ఇంటర్ చదువుతున్నది. ఆ తర్వాత, డిగ్రీ చేయాలనీ, వీలైతే ఎంబీఏ పట్టా అందుకోవాలనీ ఆమె స్వప్నం. కానీ, వివాహంతో ఆమె కలల రెక్కలు తాత్కాలికంగా తెగిపోయాయి.

## కొంగొత్త జీవితం..

కొంతకాలానికి పరిస్థితులు సర్దుకున్నాయి. చిన్నప్పటి నుంచీ చదువుపై ఉన్న ఆసక్తితో తిరిగి చదువు కొనసాగించింది. డిగ్రీ పూర్తి చేసింది. భర్త చిరుద్యోగి. ఇద్దరు పిల్లలు. కుటుంబానికి ఆసరాగా కొంతకాలం ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేసింది. ప్రతినిత్యం గంటల తరబడి నిలుచునే పాఠాలు చెప్పడం వల్ల వెన్ను నొప్పి, సయాటికా వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పింది. ఈ ఆదాయమూ అంతంత మాత్రమే. మనసులో ఏదో వెలితి. సొంతంగా ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి పెట్టే స్తోమత లేదు. ఈ పరిస్థితుల్లో 'దళిత బంధు' పథకం మౌనికకు బాసటగా నిలిచింది.

**'వీ హబ్' మార్గనిర్దేశంలో..** ఎంతోమంది గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన 'వీ హబ్' వేదిక.. దళితబంధు లబ్ధిదారులకూ మార్గనిర్దేశం చేసింది. దళితబంధుకు ఎంపికైనవారిలో ఔత్సాహిక మహిళలను గుర్తించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. ఇదే క్రమంలో మౌనికకూ 'వీ హబ్' తోడ్పాటు అందించింది. ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనే విషయంలో మౌనిక తర్జనభర్జన పడింది. కిడ్స్‌వేర్ దుకాణం నడపాలని తొలుత భావించింది. ఆమె భర్తకు డ్రైవింగ్ తెలుసు. దీంతో ట్యాక్సీ కొనాలనే ఆలోచనా వచ్చింది. ఆ సమయంలోనే వీ హబ్ ఓరియంటేషన్ సెషన్‌కు హాజరైంది. అక్కడే తనకంటూ ఓ స్పష్టత వచ్చింది. వ్యాపారం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి తన కాళ్లమీద తాను నిలబడగలనని భావించింది. వ్యాపారం బాగా నడిస్తే.. ఎప్పుడైనా ట్యాక్సీ కొనుగోలు చేయవచ్చని భర్తకు నచ్చ జెప్పింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్ పెట్టుకోవాలని సంకల్పించింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో శిక్షణ కూడా తీసుకుంది. యూనిట్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, యంత్రాల కొనుగోలు, కొటేషన్ల ధ్రువీకరణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆమోదం, మార్కెటింగ్ తదితర అంశాల్లో 'వీ హబ్' ఆమెకు అండగా నిలబడింది. ప్రతిదశలోనూ నడిపించింది.


**నెరవేరిన 'కల'..** మౌనిక వ్యాపార స్వప్నాన్ని 'దళితబంధు' నెరవేర్చింది. ఆమె జీవితంలో కొత్త వెలుగులు తెచ్చింది. ఉపాధి కోసం మౌనిక కుటుంబం ఘట్‌కేసర్ ప్రాంతానికి వలస వచ్చి ఉంటున్నది. దీంతో ఈ ప్రాంతంలోనే కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్‌ను ఏర్పాటుచేసుకుని ఆత్మగౌరవంతో బతుకుతున్నది. ట్యూటర్‌గా ఉన్నరోజుల్లో కనాకష్టంగా నెలకు నాలుగువేలు సంపాదించిన చేతులతోనే.. వ్యాపారాన్ని ప్రారంభించిన నాటి నుంచే నెలకు రూ.10వేలకు పైగా ఆర్జిస్తున్నది. బతకడానికి గతంలో ఎన్నో కష్టాలు పడ్డామని, జీవితం ఇంత బాగుంటుందని కలలో కూడా అనుకోలేదని మౌనిక సంబురంగా చెబుతున్నది. ఇద్దరు అమ్మాయిలను బాగా చదివిస్తానని వివరించింది. త్వరలోనే వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటానని వెల్లడించింది. అవును, ఒక విజయంతోనో, ఒక మలుపు దగ్గరో ఆగిపోవడం ఆంత్రప్రెన్యూర్స్ లక్షణం కాదు. ముమ్ముందుకు సాగుతూనే ఉండాలి.. మౌనికా పరుగెత్తాలిక!



# ఆరు గజాల అనుబంధం.. 6 యార్డ్స్ ప్లస్







కంచి పట్టు కట్టుకుంటే, పట్టుపురుగు జన్మ ధన్యం అవుతుంది. పోచంపల్లి చుడితే నూలుపోగుకు ప్రాణం లేచొస్తుంది. చందేరీలో అయితే చంద్రబింబమే. ఉప్పాడ కట్టుబడికి కుర్రకారు గుండెదడ పెరగడం ఖాయం. షిఫాన్‌లో ముస్తాబైతే నచ్చినవాడి ఎదలో పెను తుఫానే.కాకపోతే, ఆ అలంకరణ ఏ పెండ్లికో, పండగకో పరిమితం అవుతున్నది. కొత్తతరం అమ్మాయిలు.. ప్రత్యేక సందర్భాల్లోనూ చీరను దూరం పెడుతున్నారు. ఈ ధోరణి మృణాళిని శాస్త్రిని బాధపెట్టింది. ఆమె స్థాపించిన '6 యార్డ్స్ ప్లస్'.. చీరకట్టును యువతులకు దగ్గర చేస్తున్నది.నార చీర నుంచి పట్టు చీర వరకు దేని అందం దానిదే. ఎన్ని మాడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టుకు మించిన సోయగం లేదని తేలిపోయింది. కాకపోతే, చీరను సంప్రదాయ వేడుకలకే పరిమితం చేస్తున్నది నేటి తరం. దీంతో ఆ వైభవం మసకబారుతున్నది. చీర పట్ల ఉన్న అపోహలను, చీరకట్టు విషయంలో ఉన్న భయాలను పోగొట్టి.. గత వైభవం తీసుకురావాలన్నది '6 యార్డ్స్ ప్లస్' ఫౌండర్ మృణాళిని శాస్త్రి లక్ష్యం. వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరలను పరిచయం చేస్తూనే.. ఆరు గజాల చీరల సంస్కృతిని ఒక ఫ్యాషన్‌గా ప్రచారం చేస్తున్నారామె. మరోపక్క 'శారీ రివైవల్' ప్రణాళికతో పాతతరం చీరలకు కొత్త సొబగులు అద్ది భవిష్యత్ తరాలకు చేరవేసే ప్రయత్నం చేస్తున్నారు. మృణాళిని ఎంబీఏ



చేశారు. కొంతకాలం ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోల తరఫున పని చేశారు. కానీ ఎక్కడో అసంతృప్తి. తన కల వేరు, చేస్తున్న కొలువు వేరు అనిపించింది. దీంతో తన అభిరుచినే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఫ్యాబ్రిక్ రంగం వైపు అడుగులు వేశారు. %చిన్నతనంలో వేడుక ఏదైనా సరే, అమ్మ తనకు చీర చుట్టేసేది. దీంతో చీరతో పరిచయం, స్నేహం, బంధం.. అన్నీ కుదిరేశాయి. పెద్దయ్యాక కూడా ఆ ప్రేమ తగ్గలేదు. ఆఫీసుకు వెళ్లినప్పుడూ చీరలే కట్టేవారామె. ఆ మక్కువ కొద్దీ ఐదేండ్ల క్రితం.. '6 యార్డ్స్ ప్లస్' ప్రారంభించారు. పండుగ పబ్బాల వరకూ ఫర్వాలేదనిపించినా.. మిగతా సమయాల్లో చీరలు కాళ్లకు అడ్డుతగులుతాయని యువతుల భయం. కానీ అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదని భరోసా ఇస్తున్నారు మృణాళిని. 'కెరీర్ మహిళను హుందాగా చూపడంలో చీరల తర్వాతే.. ఏ దుస్తులైనా' అంటారామె.

**ట్రెండ్‌సెట్టర్‌లా..**

వైవిధ్యమైన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంటారు మృణాళిని. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన చీరకట్టు ఉంటుంది. ఎవరి సంస్కృతికి తగినట్టు వారు చీరలు కట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒకలా, పూజల సమయంలో ఒకలా ధరిస్తారు. ఇవే కాదు, ఇంకా చాలా కట్టుబడులు ఉన్నాయి. వాటన్నిటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు మృణాళిని. కుచ్చిళ్లు పెట్టుకోవడం తెలియని వారికి ప్రాథమిక పాఠాలు బోధిస్తారామె. క్షణాల్లో ముస్తాబు కావడానికి రెడీమేడ్ చీరలనూ రూపొందిస్తారు.

**'శారీ రివైవల్' ప్రోగ్రామ్**



చీర ఓ మధుర జ్ఞాపకం. బీరువాలో కొలువైన ఒక్కో చీరతో ఓ అనుభూతి ముడిపడి ఉంటుంది. దాని వెనుక ఏదో ఓ కథ ఉంటుంది. అవన్నీ భవిష్యత్ తరాలకు తెలిసేలా 'శారీ రివైవల్' ప్రోగ్రామ్ ప్రారంభించారు. పాత చీరల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు మృణాళిని. బంజారాహిల్స్ కమలాపురి కాలనీలోని '6 యార్డ్స్ ప్లస్' ఆవరణలో పాత చీరలను కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అంతెందుకు.. గోవా 'కుందీ' చీరలు, సిద్ది పేట 'ముత్యంగడి' చీరలు పైకి నిరాడంబరంగా కనిపించినా రాజసాన్ని ప్రదర్శిస్తాయి. మార్కెట్‌లో అరుదుగా దొరికే ఈ చీరలకు కొత్త హంగులు అద్ది అందిస్తారామె. కాబట్టే ఆ చీరలు విదేశాలకూ వెళు_న్నాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. 'చీరకు ప్రాణంపోయడంలో ఎంతో మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఆ గొప్పతనం పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనదే. అప్పుడే వాళ్లు చీరతో అనుబంధాన్ని పెంచుకోగలరు' అంటారు మృణాళిని. ఆమె ఆంత్రప్రెన్యూర్‌షిప్ కలలకు 'వీ హబ్' మద్దతు పలికింది. నెట్ వర్కింగ్ అందించింది. మార్కెటింగ్ మెళకువలు నేర్పింది. వ్యాపార విస్తరణకు దోహదపడింది. విజయానికి సాయపడింది.

# ఏక్‌దమ్ ఫిట్



ఆరోగ్యంగా ఉండాలంటే.. ఫిట్‌గా ఉండాలి. ఫిట్‌గా ఉండాలంటే.. బరువును అదుపులో ఉంచాలి. అయితే, అదనపు కొవ్వును వదిలించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదు. ఆ ప్రయత్నంలో ఉన్నవారికి శాస్త్రీయమైన మార్గాన్ని చూపుతున్నారు క్లినికల్ న్యూట్రిషనిస్ట్, మైండ్ అండ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్.. దీపిక చలసాని. ఆమె నేతృత్వంలోని 'ఫిట్4లైఫ్ ఇండియా'ఊబకాయంపై యుద్ధం ప్రకటించింది. దీపిక చలసాని.. పుణెలో పుట్టి పెరిగారు. తమిళనాడు నీలగిరి జిల్లాలోని కోటగిరి బోర్డింగ్ స్కూల్‌లో చదివారు. సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంబీఏ పట్టా కూడా ఉంది. ఆ తర్వాత కార్పొరేట్ కెరీర్ మొదలైంది. మైక్రోసాఫ్ట్, విప్రో, గూగుల్ తదితర దిగ్గజ సంస్థలకు సేవలందించారు. ఆ సమయంలోనే పెండ్లయింది. ఇద్దరు పిల్లలు. కెరీర్‌లో చాలా పేరు సంపాదించారు. ఖ్యాతి వచ్చినా, డబ్బు పోగైనా.. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. తరచూ ప్రయాణాలు, తీరిక లేనంత ఒత్తిడి వల్ల రోగాలు చుట్టు ముట్టాయి. నాలుగు పదులు నిండకుండానే బీపీ, షుగర్ దాడి చేశాయి. నిస్సత్తువ ఆవహించింది. బరువు కూడా అధికమైంది. ఒక దశలో 95 కిలోలు దాటింది. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించొచ్చు. ఒంటినిండా రోగాలు ఉన్నప్పుడు, బీరువా నిండా డబ్బున్నా వృథా అని తెలుసుకున్నారు. ఉద్యోగానికి స్వస్తి పలికి.. బరువు తగ్గే మార్గాలు అన్వేషించారు. ఎంతోకొంత తగ్గినా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చేవి. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. 'ఇంత చదువు చదివి నా ఆరోగ్యాన్ని నేనే కాపాడుకోలేక పోతున్నానే?' అని బాధపడేవారు.

**సమాధానం కోసం..** దీపిక తండ్రి సుబ్బారావు కూడా ఊబకాయంతో బాధపడేవారు. కానీ పట్టుదలతో పాతిక కిలోలు వదిలించుకున్నారు. 'నేను మాత్రం తగ్గలేనా?' అనుకున్నారు దీపిక. 'బరువు తగ్గాలంటే ఏం చేయాలి?' అనే ప్రశ్నకు జవాబు వెతికారు. ఈ క్రమంలో కొత్త విషయం తెలిసింది. డైట్ కంట్రోల్ కంటే మైండ్ కంట్రోల్ ముఖ్యమని అర్థమైంది. మైండ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వివిధ కోర్సులు చేశారు. 'ఈటింగ్ థెరపీ' ప్రాక్టీస్ చేశారు. పళ్లెంలో పోషకాలకు స్థానం కల్పించారు. ఒక్కసారిగా భారీగా బరువు తగ్గడం కంటే.. మెల్లమెల్లగా తగ్గే పద్ధతినే ఎంచుకున్నారు. రెండు సంవత్సరాల్లో 95 కిలోల నుంచి 68 కిలోలకు వచ్చారు. బరువు తగ్గుతున్నప్పుడు బాడీలో డిటాక్సిఫికేషన్ మొదలవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. ఫుడ్ ట్రెండ్ మారడం వల్ల తరచూ మూడ్ మారిపోతుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఇష్టమైన రుచులకు దూరంగా ఉండటం కష్టంగానే ఉంటుంది. ఇవన్నీ అదుపు చేయడానికే.. మైండ్ కంట్రోల్ థెరపీని పరిచయం చేస్తారు దీపిక. మనసును గెలిస్తే, పొట్టను గెలవడం ఏమంత కష్టం కాదు. అలా మనసు కేంద్రంగా ఊబకాయంపై పోరాటం మొదలుపెట్టారు.

**సన్నిహితులతో మొదలై..** క్రమంగా 23 కిలోల బరువు తగ్గిన దీపికను చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. 'ఎలా సాధ్యమైంది?' అని అడిగారు. దీంతో దీపిక తాను అనుసరించిన వెయిట్ మేనేజ్‌మెంట్ సూత్రాలను వారికీ పరిచయం చేశారు.


చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికోసం 'ఫిట్4లైఫ్ ఇండియా' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు దీపిక. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ ప్రారంభించారు. అంతలోనే కరోనా రావడంతో ఆన్‌లైన్‌కే పరిమితం చేశారు. అక్కడితో ఆగకుండా.. విదేశాలకు వెళ్లి అధునాతన పద్ధతులు అధ్యయనం చేశారు. ఇప్పుడు ఐదు ఖండాల్లో ఫిట్4లైఫ్ ఇండియా సేవలందిస్తున్నది. దేశ మంతటా ఫిట్4లైఫ్‌కు క్లయింట్లు ఉన్నారు. 'బరువు తగ్గడం వల్ల శరీరమే కాదు, మనసూ తేలికపడుతుంది. వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. నా దృష్టిలో ఇదొక సామాజిక వ్యాపారం. ఊబకాయంపై యుద్ధం. అధిక బరువుపై పోరాటం' అంటారు దీపిక.

**తగ్గాలంటే..** ఆహారపు అలవాట్ల విషయంలో క్రమశిక్షణ తప్పితే.. వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది.

ఒక్కొక్కరి శరీరతత్వం ఒక్కోలా ఉంటుంది. శరీర వ్యవస్థను, జీర్ణశక్తిని బట్టి డైట్ నిర్ణయించుకోవాలి. మేం ఇచ్చే ఫుడ్ వాళ్ల మైండ్‌సెట్‌కి సూట్ అవుతుందా లేదా అన్నదీ పరిశీలిస్తాం. ఫ్యామిలీ ఫుడ్ హిస్టరీని బట్టి ఆహార అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసి.. బరువుకు, వయసుకు తగినట్టు ప్రొటీన్లు అందిస్తాం.

# రంగుల రాజ్యం!

ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. మళ్లీ ప్రకృతి వైపు, సహజత్వం వైపు అడుగులేస్తే ఎంత బాగుంటుందో వివరిస్తున్నారు మాన్య చేరబుద్ధి. నేచురల్ డైయింగ్ కాన్సెప్ట్‌తో సహజ సిద్ధమైన రంగులను పరిచయం చేస్తున్నారామె.ఇష్టమైన షర్ట్ మీద కాఫీ మరక పడితే మనసు విలవిల్లాడుతుంది. ఖరీదైన పట్టుచీరకు మొండి మరక అంటుకుంటే గుండె జారి గల్లంతైపోతుంది. అదేదో సబ్బుల కంపెనీ



ప్రకటనలో చెప్పినట్టు మరక మంచిదే అంటున్నది మాన్య. కాకపోతే అది సహజంగా తయారు చేసుకున్నది అయితే చాలంటుంది. సహజ పద్ధతుల్లో దుస్తుల మీద రంగుల అద్దకం గురించి అధ్యయనం చేసిందామె. ఎంతో మందికి ఆన్‌లైన్‌లో నేచురల్ డైయింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నది మాన్య చేరబుద్ధి.నేచురల్ డైయింగ్ కొత్తగా వచ్చిందేం కాదు. పురాతన కాలం నుంచీ ఉన్నదే. బట్టలు రంగురంగుల్లో ఆకర్షణీయంగా కనిపించేందుకు పూలు, ఆకులు, సుగంధ ద్రవ్యాల నుంచి తీసిన వర్ణాలను వాడేవారు. సింథటిక్ డైయింగ్ పెరిగిన తర్వాత ఈ ప్రక్రియ క్రమంగా కనుమరుగు అవుతున్నది. చాలామంది పిల్లలకు రంగులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా తెలియదు. ఎక్కడో పరిశ్రమల్లో తయారు చేస్తారనే అనుకుంటారు. కానీ, 'ప్రకృతి మనకు తీరొక్క రంగులను బహుమతిగా ఇచ్చింది. రంగులు కూడా ఒక రకమైన ఔషధమే' అంటారు మాన్య. ఈ సహజ వర్ణాలను పసుపు, ఉల్లిపొట్టు, దానిమ్మ తొక్కలు, రకరకాల పూలు, మోదుగు ఆకులు, పోకలు, టీ పొడి, కాఫీ పొడి, మంజిష్ట, పత్తిముగం వంటి వాటితో తయారు చేసుకుని.. వస్త్రాలపై



నైపుణ్యంతో అద్దుతుంది మాన్య.సహజ సిద్ధమైన రంగుల తయారీకి ప్రత్యేక పద్ధతులు ఉంటాయి. ముందు మనకు కావాల్సిన రంగు దేని నుంచి వస్తుందో గుర్తించాలి. తర్వాత ఆ పదార్థాన్ని వేడినీళ్లలో 40 నిమిషాల పాటు మరగబెట్టాలి. అప్పుడే, అందులోని రంగు నీటిలోకి దిగుతుంది. డై వేసే ముందు బట్టలను పటిక నీళ్లలో నానబెట్టాలి. తర్వాత నీడలో ఆరేయాలి. అయితే, మనం డై వేయాలనుకున్న ఫ్యాబ్రిక్ కాటన్‌ది అయితేనే రంగు బాగా అంటుకుంటుంది. పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూల రంగులు అద్దకం చేసిన వస్త్రాలను నిత్యం ధరించడం వల్ల అందులోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. చెమట వాసనను అడ్డుకుంటాయి.

**ఆయుర్ వస్త్రం..** ఇప్పటి వరకు మాన్య ఐదువేల మందికి సహజ వర్ణాల తయారీ పద్ధతిని నేర్పింది. అందులో ఓ యాభైమంది నేచురల్ డైయింగ్ బిజినెస్ కూడా స్టార్ట్ చేశారు. నేచురల్ డైయింగ్ పుట్టిందే భారతదేశంలో. మనకు ఆయుర్వేదం మాత్రమే తెలుసు. 'ఆయుర్ వస్త్ర' అనే అంతే ప్రాచీన శాస్త్రం కూడా ఒకటి ఉందన్న సంగతే మరిచిపోయాం. ఈ విషయాలు అందరికీ తెలిసేలా సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, క్లాసులు నిర్వహిస్తున్నది మాన్య. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మాన్యకు చిన్నప్పటి నుంచీ కళలు, ప్రకృతి అంటే ఇష్టం. ఆ మక్కువతోనే చిన్నప్పటి నుంచీ ఆకులు, పూలను గమనించేది.

# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం సులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్దన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ధ్రువ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరభ్, అర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహార్, పంత్ బహార్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గౌరవ్, పూసా సాదబహార్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!

ప్రస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.



**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీని సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!

కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దలో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్ల ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హీట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హీట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టల చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉంచవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హీట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హీట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్ల ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృత్తులు ఇందులో లభ్యమవుతాయి.



కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృత్తుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టల దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కను కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రియ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగవ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలను అందివేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు.

బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారం పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల పంటలకు పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతుందని ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి.

బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోయేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఁ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కావచ్చును. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు

క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చాత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకీ ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిథియోనైన్ అనబడే అమైనో ఆమ్లాలు ,విటమిన్ బి %ఁ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెదల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.



క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికీ ,విత్తన పై పొరలో "సాపోనిన్స్ " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తే సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోయేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఁ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కావచ్చును. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

## పహల్గామ్ దాడి అటాక్ వెనుక టెర్రరిస్టుల మోటివ్ ఏంటి..? డెత్‌స్పాట్‌ను డిసైడ్ చేసిందెవరు?



పహల్గామ్ దాడి అటాక్ వెనుక టెర్రరిస్టుల మోటివ్ ఏంటి..? ఆర్టికల్ 370రద్దుకు వ్యతిరేకంగా జరిగిన మారణహోమమా..? అంటే అవుననే సమాధనం వస్తోంది. ఇది ఇప్పటికప్పుడు జరిగిన దాడి కాదు.. ఎన్నో ఏళ్ల నుంచి రెక్కి నిర్వహించి.. డెత్‌స్పాట్‌ను డిసైడ్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇంతకూ భద్రతా బలగాల కన్నుకప్పి బైసరన్ వ్యాలీలోకి ఉగ్రవాదులు ముందుగా ఎలా వెళ్లారు..? ఎన్నిరోజుల నుంచి అక్కడ మకాం పెట్టారు..?పహల్గామ్ దాడి అటాక్ వెనుక టెర్రరిస్టుల మోటివ్ ఏంటి..? ఆర్టికల్ 370రద్దుకు వ్యతిరేకంగా జరిగిన మారణహోమమా..? అంటే అవుననే సమాధనం వస్తోంది. ఇది ఇప్పటికప్పుడు జరిగిన దాడి కాదు.. ఎన్నో ఏళ్ల నుంచి రెక్కి నిర్వహించి.. డెత్‌స్పాట్‌ను డిసైడ్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇంతకూ భద్రతా బలగాల కన్నుకప్పి బైసరన్ వ్యాలీలోకి ఉగ్రవాదులు ముందుగా ఎలా వెళ్లారు..? ఎన్నిరోజుల నుంచి అక్కడ మకాం పెట్టారు..?పహల్గామ్ దాడి.. ఏదో అషామాషీగా జరిగిన అటాక్ అయితే కాదు. దీనివెనుక పక్కా ప్రొఫెషనల్ స్కెచ్ ఉన్నట్లు దాడి జరిగిన తీరు చూస్తే స్పష్టమవుతోంది. మంగళవారం(ఏప్రిల్ 22) మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో.. పహల్గామ్‌లోని బైసరన్ వ్యాలీ, పర్యాటకులతో కిటకిటలాడుతోంది. కొందరు గుర్రాలపై సవారీ చేస్తుంటే, మరికొందరు పచ్చని ప్రకృతిని ఆస్వాదిస్తూ ఫోటోలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తున్న సమయం. అకస్మాత్తుగా, సైనిక యూనిఫాంలలో ఉన్న ఆరుగురు ఉగ్రవాదులు దట్టమైన అడవుల నుంచి ప్రత్యక్షమయ్యారు. అయితే ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో రావడంతో ఎవరికీ అనుమానం రాలేదు. సైనికుల్లా వ్యవహరిస్తూ.. అక్కడున్న పర్యాటకుల మతం, పేరును విచారిస్తూ వచ్చారు. కొందరు ఇస్లామిక్ కల్మా చదవమన్నారు. ఆ తర్వాత ఓ వర్గం టార్గెట్‌గా రైఫిళ్లతో విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. క్షణాల్లో ఆ పచ్చని లోయ రక్తసిక్తమైంది.ఉగ్రవాదులు ఎంతగా పర్యాటకులను భయపెట్టారంటే.. నిజమైన భారత ఆర్మీని చూసినా ప్రజలు గజగజవణికిపోయేంతలా..! ఉగ్రదాడులు సమాచారం అందగానే భారత్ ఆర్మీ హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుంది. అయితే పర్యాటకులను రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడున్న మహిళలు, పిల్లలు సైనికులను కూడా ఉగ్రవాదులే అనుకుని భయంతో వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారని వణికిపోయారు. సైనికులను చూసిన ఓ మహిళ తన పిల్లలను ఏమీ చేయవద్దంటూ చేతుల జోడించి వేడుకుంది. ఇతర పర్యాటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచేందుకు ప్రయత్నించారు. అయితే ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీగా పరిచయం చేసుకుంటూ..మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇవ్వడంతో ఊపిరి పీల్చుకున్నారు.బైసరన్ వ్యాలీ.. ఇది ఎత్తైన కొండప్రాంతం. ఇక్కడకు వెళ్లాలంటే జీపులు, బైకులు లాంటివి పనిచేయవు. పహల్గామ్ బస్ స్టాండ్ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో ఉండే.. ఈవ్యాలీకి కాలినడకన కానీ గుర్రంపై కానీ చేరుకోగలరు. ఇదే ఉగ్రవాదులకు అవకాశంగా మారింది. ఈప్రాంతాన్ని ఉగ్రవాదులు ఎంచుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అంతేకాదు ముందుగా రెక్కీ కూడా నిర్వహించారని అనుమానిస్తున్నారు.ఎందుకంటే దాడి సమయంలో ఉగ్రవాదుల వ్యూహం, సైనిక యూనిఫాంలు, పర్యాటకులను గుర్తించే విధానం, ఎక్కడి నుంచి బయటకు రావాలి, ఎలా దాడి చేయాలి, ఇవన్ని ఉగ్రవాదుల పక్కా ప్రణాళికగా అటాక్ చేసినట్లు స్పష్టం చేస్తున్నాయి. ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చినవారిగా భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరో ఇద్దరు స్థానికులైన ఆదిల్, ఆసిఫ్ గా గుర్తించారు. అంతేకాదు ఈహత్యాకాండను టెర్రరిస్టులు బాడీ కెమెరాలతో రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు బాడీ కెమెరాలను ఉపయోగించి..దాడి దృశ్యాలను రికార్డ్ చేశారని సమాచారం. ఈ వీడియోలు భవిష్యత్తులో ఉగ్రవాద సంస్థలు తమ ప్రచారం కోసం ఉపయోగించే అవకాశం ఉంది%౦

%కశ్మీర్ అంటేనే పర్యాటకానికి స్వర్గధామం.. 2024లో 35 లక్షల మంది పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శించారు. గత దశాబ్దకాలంగా ఉగ్రవాదం వల్ల పూర్తిగా కుంగిపోయిన పర్యాటక రంగానికి పునర్జన్మనిచ్చింది. కానీ, ఈ దాడి తర్వాత, పహల్గామ్‌లోని హోటళ్లు, గుర్రపు సవారీలు, స్థానిక వ్యాపారాలు ఒక్కసారిగా మూతబడ్డాయి. ఉగ్రదాడి సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారతదేశంలో నాలుగు రోజుల పర్యటనలో ఉన్నారు. ఈ సంఘటన 2000 మార్చి 20న జరిగిన చిత్తిసింగ్‌పురా ఊచకోతను గుర్తు చేస్తోంది. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్‌లో ఉన్న సమయంలో 36 మంది సిక్కులను అత్యంత దారుణంగా హత్య చేశారు. అంతర్జాతీయంగా తమ ఉనికిని చాటుకునేందుకు ఉగ్రవాదులు ఈదాడికి తెగబడ్డారు.ఇప్పుడు, జేడి వాన్స్ పర్యటన సమయంలో జరిగిన ఈ దాడి కూడా అదే మోటివ్‌తోనే జరిగిందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..ఈ దాడిని ఖండిస్తూ.. భారత్‌తో కలిసి ఉగ్రవాదాన్ని ఎదిరిస్తామని ప్రకటించారు. ఇటు భారత్ కూడా ఉగ్రతండాలకు హెచ్చరికలు పంపింది. ఈదాడికి ప్రతికార చర్య తప్పక ఉంటుందని, త్వరలోనే దీనికి బాధ్యులైనవారి అంతు తేలుస్తామని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు.2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కశ్మీర్‌లో రాజకీయ, సామాజిక పరిస్థితులు గణనీయంగా మారాయి. 370రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించబడింది, పహల్గామ్ అటాక్ కేవలం ఒక ఉగ్రదాడిగానే కాదు%౦%ఇది కశ్మీర్ సోల్‌పై జరిగిన దాడిగా కశ్మీర్ సమాజం చూస్తోంది. స్థానికుల జీవనోపాధిని, పర్యాటకుల భద్రతను, కశ్మీర్ శాంతిని ప్రశ్నార్థకం చేసింది. అయితే కశ్మీర్ ప్రజలు, భారత ప్రభుత్వం, అంతర్జాతీయ సమాజం ఉగ్రవాదులను ఎదిరించేందుకు ఒక్కటయ్యాయి.

## ఉగ్రదాడితో కశ్మీర్ పర్యాటకంపై సంక్షోభ మేఘాలు.. ప్రశ్నార్థకంగా లక్షలాది మంది జీవనోపాధి



ప్రశాంతంగా ఉన్న కశ్మీరం మంగళవారం జరిగిన ఉద్ర దాడితో ఒక్కసారిగా ఉల్కిపడింది. ధవళ వర్ణంతో మెరిసిపోయే ప్రాంతం ఒక్కసారిగా రుధిర వర్ణం దాల్చింది. పర్యాటకులపై కాల్పులతో ఒక్కసారిగా జమ్ము కాశ్మీర్ సహా దేశం మొత్తం ఉల్కిపడింది. అయితే ప్రతి సంవత్సరం శ్రీనగర్‌ను కోట్లాది మంది పర్యటిస్తారు. అసలు ఆ ప్రాంత వాసులకు ఆదయ వనరు పర్యాటక రంగమే.. అటువంటి పరిస్థితిలో ఇప్పుడు జరిగిన ఉగ్రదాది స్థానిక పర్యాటక రంగంపై, ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందో తెలుసుకుందాం..%మరోసారి ఉగ్రవాదం కశ్మీర్ భూమిని రక్తసిక్తం చేసింది. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన తాజా ఉగ్రవాద దాడి అమాయక పర్యాటకులపై జరిగిన దాడి మాత్రమే కాదు.. ఇది కశ్మీర్ సాంస్కృతిక వారసత్వం, దాని ఆత్మ , లక్షలాది కశ్మీరీల జీవనోపాధిపై ప్రత్యక్ష దాడిగా పర్యాటక రంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రతి సంవత్సరం కోట్లాది మంది పర్యాటకులు శ్రీనగర్‌ను సందర్శిస్తారు. శ్రీనగర్, కశ్మీర్ వాసులకు ఈ పర్యాటకులే ఆదాయ వనరులు. అటువంటి పరిస్థితిలో ప్రతి సంవత్సరం ఎంత మంది పర్యాటకులు శ్రీనగర్‌ను సందర్శిస్తారు. అక్కడి ఆర్థిక వ్యవస్థకు ఎంతవరకు తోడ్పడతారో తెలుసుకుందాం..భూతల స్వర్గంగా పిలువబడే కాశ్మీర్‌లో దాదాపు రూ.12,000 కోట్ల విలువైన పర్యాటక పరిశ్రమ ఉంది. ఇది రాష్ట్ర %+ఞూ%కి 7-8 శాతం దోహదపడుతుంది. 2030 నాటికి ఇది రూ. 25,000 నుంచి 30,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా. అయితే ఇప్పుడు జరిగిన ఉగ్రదాడితో అక్కడ జరిగే అభివృద్ధి ప్రయాణానికి తీవ్ర ఆటంకం కలిగించనుంది అని చెబుతున్నారు.కశ్మీర్‌లో హోటళ్ళు, హౌస్ బోట్లు, టాక్సీ సేవలు, గైడ్‌లు, హస్తకళలు వంటి పర్యాటక సంబంధిత కార్యకలాపాల ద్వారా దాదాపు 2.5 లక్షల మందికి జీవనోపాధిని కల్పిస్తున్నాయి.

# భూ భారతి చట్టం.. రైతుల చట్టం

**-భూ భారతి చట్టంపై రైతులందరు అవగాహన కలిగి ఉండాలి**

**-ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి**

**-భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానిటరింగ్ ఉండాలి**

**-వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది**

**-రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి**

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి- 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి అవగహన సదస్సులో బుధవారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. తొలుత రైతు అవగాహన సదస్సుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును రైతులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని, భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.

భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్‌కి సూచించారు.వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి అని అయినప్పటికీ.. ఇంకా కొన్ని సవరణలు చేయాల్సిన అవకాశం ఉందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా రూ.లక్ష విలువైన చెక్కులను కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీఓ, డిసివో, పాక్స్ చైర్మన్ మనోజ్‌కుమార్, గొర్రె దేవేందర్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కంటే మెరుగైన చట్టంభూ భారతి చట్టం

**-వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది**

**-రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి**

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట: భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి- 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి అవగహన సదస్సులో బుధవారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. తొలుత రైతు అవగాహన సదస్సుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును రైతులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని, భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్‌కి సూచించారు.వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి అని అయినప్పటికీ.. ఇంకా కొన్ని సవరణలు చేయాల్సిన అవకాశం ఉందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా రూ.లక్ష విలువైన చెక్కులను కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీఓ, డిసివో, పాక్స్ చైర్మన్ మనోజ్‌కుమార్, గొర్రె దేవేందర్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి- 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.వర్ధన్నపేట టౌన్ పరిధిలోని %ూదీూ% ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో బుధవారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ సంధ్యా రాణిలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు.

## ఉగ్రదాడిపై ట్రంప్ సీరియస్.. భారత్‌కు అండగా ఉంటామంటూ పిలుపు



అందమైన కశ్మీరంలో తుపాకుల మోత. టూరిస్టులపై విచక్షణారహిత కాల్పులు. ఉగ్రమూకల పిరికిపంద చర్యకు యావత్ దేశం ఉలిక్కిపడింది. అమాయకుల ప్రాణాలే టార్గెట్‌గా రెచ్చిపోయిన ముష్కరులు అత్యంత హేయంగా ఈ దుశ్చర్యకు దిగారు. కుటుంబాల ముందే మగవారిని మట్టుబెట్టారు. ఆర్తనాదాలు చేస్తున్నా.. తమను వదిలేయమని బతిమాలినా.. ఏమీ చేయొద్దంటూ కాళ్లావేళ్లా వేడుకున్నా ఆ కిరాతకులు వదల్లేదు. విచ్చలవిడిగా కాల్పులు జరిపి పదుల సంఖ్యలో టూరిస్టులను బలితీసుకున్నారు. ప్రశాంతమైన పెహల్గాం మృత్యుఘోష పెట్టింది.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని భారతదేశాన్ని మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ దాడిలో చాలా మంది పర్యాటకులు చనిపోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో మంత్రి అమిత్ షా కాశ్మీర్ చేరుకున్నారు. అలాగే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ట్రంప్ ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సమయంలో ప్రధాని మోదీకి, భారత ప్రజలకు అండగా నిలుస్తామన్నారు అమెరికా అధ్యక్షుడు. అటు రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా భారత్‌కు అండగా నిలిచారు. ఈ ఘటనకు కారణమైన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు పుతిన్. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడి పిరికిపంద చర్య అన్నారు రాహుల్ గాంధీ. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు సోనియా గాంధీ. ఇక ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, వైసీపీ అధినేత జగన్ కూడా దాడిని ఖండించారు. అటు తెలంగాణ సీఎం రేవంత్ ఉగ్రదాడిపై స్పందించారు. ఇలాంటి చర్యలతో భారతీయుల ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరన్నారు. అటు కేసీఆర్, కేటీఆర్ కూడా చనిపోయినవారికి సంతాపం ప్రకటించారు.అది ప్రశాంతమైన ప్రాంతం. మినీ స్విస్ అనే పేరున్న ప్రాంతం. అందాల కాశ్మీరంలో ఆ ప్రదేశానికి సందర్శకుల తాకిడి కూడా ఎక్కువే. పెహల్గాం కొండ ప్రాంతం 500 మంది టూరిస్టులతో నిండిపోయింది. ఇంతలోనే అలజడి. తుపాకుల మోత.. తూటాలు గాల్లోకి దూసుకుపోతున్నాయ్. అక్కడున్నవారంతా బిక్కచిక్కిపోయారు. భయాందోళనతో పరుగులు తీస్తున్నారు. ఎవరు ఎటువైపు పరిగెత్తుతున్నారో తెలియని పరిస్థితి. చుట్టూ కొండప్రాంతం చెట్లు దట్టంగా ఉండడంతో అటువైపు పరిగెత్తాలని చూశారు. కాని ముష్కరుల నరమేధం మాత్రం ఆగలేదు. చల్లని ప్రదేశాన్ని చూద్దామని వచ్చిన వారిని పొట్టనబెట్టుకున్నారు. కశ్మీర్ పోలీస్, ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఆరుగురు ముష్కరులు.. లోడెడ్ తుపాకులను అమాయకులైన టూరిస్టులపైకి ఎక్కుపెట్టారు. గుర్రాలపై రైడింగ్ చేస్తున్నవారిని.. ఫొటోలకు పోజులు ఇస్తున్న వారిని.. కుటుంబాలతో సేదదీరుతున్న వారినీ వదల్లేదు. పేర్లు, ఐడీ కార్డులు అడిగిమరీ చంపేశారు. కొందర్ని దుస్తులు విప్పించి మరీ చంపినట్లు తెలుస్తోంది.

ఎడిటోరియల్

# భారతీయ సంస్కృతికి అరుదైన గౌరవం

ప్రపంచ వ్యాప్త విస్తృతి పొందిన సనాతన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు యునెస్కో గుర్తింపు లభించింది. భారత దేశ వారసత్వ ప్రతీకగా భావించే భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రానికి అరుదైన గౌరవం సంప్రాప్తించింది. ప్రాచీన వారసత్వ సంపదలను భద్రపరిచే ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ (యునెస్కో) మెమొరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో వీటికి తాజాగా చోటు దక్కింది. ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా ఈ విషయాలను యునెస్కో సంస్థ వెల్లడించింది. భగవద్గీత, నాట్యశాస్త్ర లిఖిత ప్రతులతో పాటు వివిధ దేశాలకు చెందిన 74 వారసత్వ డాక్యుమెంటరీలను గుర్తించింది. దీంతో ఇంతవరకు మొత్తం సేకరణల సంఖ్య 570కి చేరింది. 'భారతీయ జ్ఞానసంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ మానవ దృక్పథానికి, జీవన విధానానికి పునాదులుగా భాసిల్లుతున్నాయి. మన దేశం నుంచి 14 గ్రంథాలు యునెస్కో రిజిస్టర్‌లో చోటు చేసుకోవడం విశేషం. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన గుర్తింపుగా ప్రధాని నరేంద్ర మోడీ తన సందేశంలో పేర్కొన్నారు. శతాబ్దాలుగా మానవ ఔన్నత్యానికి దోహదపడిన ఈ రెండు ఉద్గ్రంథాలను నిక్షిప్తం చేయడమంటే కాలాతీత విజ్ఞానాన్ని సైతం పుణికిపుచ్చుకునే ప్రక్రియగానే స్వీకరించాలి. భారతీయ జ్ఞానసంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోందనడానికి నిదర్శనం నేటి గుర్తింపే. భారతీయ జీవన విధానానికి పునాదులుగా భాసిల్లుతున్న ఈ రెండు గ్రంథాల సారాంశాలు సర్వజనావళికి ఆచరణీయాలేనన్న విషయాన్ని ప్రపంచమూ గుర్తించింది. ఇప్పటివరకు మన దేశంనుంచి 14 శాసనాలు. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీతా సారాన్ని, నాట్య శాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి వేల శతాబ్దాలుగా మన నాగరికత ఔన్నత్యాన్ని వివరించి, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధుజనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి బోధ మానవ వర్తన, వికాసానికి మెచ్చుతునక. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించవచ్చు. భారత దేశమంటేనే వివిధ భాష, సంస్కృతుల సమ్మేళనం. రామాయణ, మహాభారత ఇతిహాసాలు, ఉపనిషత్తుల నుండి సముపార్జించిన విజ్ఞాన సంపదతో విలసిల్లేదే మన పుణ్యభూమి. భగవద్గీతను కేవలం ఒక మతగ్రంథంగా ఎవరూ చూడరు. అదొక కర్తవ్య బోధమాత్రమే. భరత నాట్యకళ అంటేనే ప్రపంచమంతా మెచ్చే శాస్త్రం. వీటిని ప్రపంచ వారసత్వ సంప్రదాయాలుగా యునెస్కో గుర్తించడమంటేనే భారతీయ విలువలకు, తత్వబోధకు, కళాకౌశల శాస్త్రానికి ఇచ్చిన సమున్నత గౌరవంగా భావించవచ్చు. భగవద్గీత లాంటి నిజజీవన సత్యాలు, తత్వాల చిత్రీకరణ, ధర్మబద్ధ జీవితం గురించి సాక్షాత్తూ ఆ శ్రీమన్నారాయణుడే ప్రవచించిన అంశాలు నిజంగా నిత్యజీవన అంశాలే. వాటి విశ్లేషణ ప్రతి ఒక్కరికీ అనుభవైక వేద్యాలే! ప్రపంచ దేశాలకు భారతీయతను పరిచయం చేసే ప్రక్రియ ఈనాడే మొదలు కాలేదు. కేవలం అర్జునుడి సందేహాలకు, సందిగ్ధానికి ఓ మేలుకొలుపుగా ఉండేవి. గీత పుట్టిన నాడే సర్వోన్నత స్థాయిలో ప్రపంచానికి తత్వశాస్త్రంగా ప్రజల్లోకి వెళ్ళిపోయింది. మానవునిలో ఉన్న భ్రమలను తొలగించే నీతినియమాల పాఠ్యాంశంగా ప్రాచుర్యం పొందింది. అందుకే భగవద్గీత ఎన్నో ప్రపంచ విశ్వవిద్యాలయాల్లో అధ్యయన శాస్త్రంగా భాసిల్లుతోంది. ఈ గుర్తింపు ఏనాడో రావాల్సి ఉంది. అయినా ఇప్పటికీ ఆలస్యం కానట్లే. మన నాగరికతను, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించిందనే కాదు, ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నందునే ఇలాంటి గుర్తింపు సబబే! అణువణువునా ఆత్మస్థైర్యం సన్నగిల్లి నరనరానా నిరాశా, నిస్పృహలు ఆవహించిన వారికి గీతా పఠనం చైతన్యం నింపుతుంది. అంతరాంతరాల్లో ఉన్న ఆసక్తులు, అనురక్తులు పొంగి పొర్లినప్పుడు నృత్యం జీవననాదమవుతుంది. గీతాసారం నిత్యజీవన సారమైతే, భరత నాట్యం భారతీయ కళల్లో ఉత్కృష్టమైంది. అంగికం, అభినయం నుంచి కళా సమ్మిళత నాట్యంగా ఎన్నో దేశాల భామలు నాట్యాభినయంలో మునిగితేలుతున్నారు. వీటి గురించి దేశవిదేశాల్లో తెలియని దేశమంటూ లేదు. సర్వకళాసారం వీటిలోనే ఉంటుందని దేశం ఏనాడో గుర్తించింది. విభిన్న సంస్కృతుల మేళవింపు కలిగిన సందర్భంలో పరిస్థితుల్లో నాట్యకళ కాని, గీతాపఠనం కాని చెక్కుచెదరకుండా ఆదరిస్తుండడం వాటి ఖ్యాతిని గురించి చెప్పుకోవడం విశేషమే. అందుకే అవి ఈనాటి విశ్వకళా రాజసాలుగా వినుతికెక్కాయి. దైనందిన జీవితానికి మార్గదర్శకంగా ధర్మాచరణ ప్రాశస్త్యమున్న అంశాలను భగవద్గీత మాత్రమే చూపుతుంది.


# పొత్తుతో చిత్తయ్యేదెవరు?

గత లోక్‌సభ ఎన్నికలకు ముందు విడిపోయిన ఎఐఎడిఎంకె, బిజెపి పొత్తు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత, 2026 ప్రారంభంలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తిరిగి ఏర్పర్చుకొనేందుకు రెండు పార్టీలు ముందడుగు వేస్తున్నాయి. 2021లో అధికారాన్ని కోల్పోయినప్పటి నుండి తన ప్రాబల్యాన్ని కోల్పోతూ వస్తున్న ఎఐఎడిఎంకె డిఎంకె నేతృత్వంలోని కూటమిని అధికారం నుండి తొలగించే ప్రయత్నాలలో బిజెపితో చేతులు కలిపేందుకు సిద్ధమవుతున్నది. మరోవంక, దక్షిణాదిన వ్యాప్తి చెందేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించక పోవడంతో తమిళనాడులో బలం పెంచుకునేందుకు బిజెపి సైతం ఆత్రుతతో వ్యవహరిస్తున్నది. అయితే ఆ రెండు పార్టీలు తప్పనిసరి పరిస్థితులలో చేతులు కలుపుతున్నా ఆచరణలో పరస్పరం అవిశ్వాసంతో వ్యవహరిస్తున్నాయి. ఆయా పార్టీలలో సైతం పొత్తుకు సానుకూలమైన సంకేతాలు కనిపించడం లేదు.

ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా విధానం వంటి అంశాలను దూకుడుగా లేవనెత్తడంతో పాటు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు దిగడం ద్వారా 'తమిళ్ ప్రైడ్' ఆయుధంగా ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విధంగా రాష్ట్రరాజకీయాలపై ఆధిపత్యంతో వ్యవహరిస్తున్న డిఎంకెను ఎదుర్కొనేందుకు అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ పటుత్వం ఎఐఎడిఎంకె- బిజెపి కూటమిలో కనిపించడం లేదు. బిజెపితో తిరిగి పొత్తు పెట్టుకోవడంపై ఎఐఎడిఎంకెలో అసంతృప్తి గుసగుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. చివరకు ఈ పొత్తులో కీలకంగా కనిపించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం ఒత్తిడులు ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తున్నది. ఆయన మద్దతుతోనే బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అన్నాడిఎంకెను మాత్రమే కాకుండా పార్టీలో కీలక నేతలను సైతం దూరం చేసుకున్నారని తెలుస్తోంది. పొత్తు ప్రకటన కోసం చెన్నైకి రావడానికి రెండు రోజుల ముందు కొంతమంది బిజెపి కార్యకర్తలు ఢిల్లీ వెళ్లి ఆయనను కలిసి అన్నామలైను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని కోరితే ఆయన తీవ్రమైన ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు. నాయకత్వం విషయం తమకు వదిలివేసి బూత్ స్థాయిలో పార్టీ పని చూసుకోండి అంటూ మందలించి పంపించారు. నాయకులపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి రావద్దని హెచ్చరించారు. అయితే, ఎఐఎడిఎంకెతో పొత్తు కోసం ఏప్రిల్ 10న అమిత్ షా చెన్నైకి వచ్చినప్పుడు, దాని నాయకుడు ఇ కె పళనిస్వామి విమానాశ్రయంలో తనకు స్వాగతం చెప్పేందుకు రాకపోవడంతో ఖంగుతిన్నారు. ఆ రోజు సాయంత్రం అనుకున్న ఎన్‌డిఎ మీడియా సమావేశం బిజెపి సమావేశంగా మారింది. దానితో వెంటనే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి వద్దకు వెళ్లి సమాలోచనలు జరిపారు. ఆ వెంటనే అన్నామలై సైతం వెళ్లి ఆయనను కలిశారు. అన్నాడిఎంకె- బిజెపి పొత్తులో మొదటి నుండి గురుమూర్తి కీలక భూమిక నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతనే రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం, మరుసటి రోజు మాజీ అన్నాడిఎంకె నేత నైనార్ నాగేంద్రన్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించిన తర్వాతనే పొత్తు ఖరారు చేస్తూ అమిత్ షా ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి పళనిస్వామి రావడం జరిగింది. అయితే ఆ తర్వాత తమ పొత్తు సీట్ల సర్దుబాటు వరకే అని, ఎన్నికల అనంతరం తాము ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో బిజెపి ఉండబోదని పళనిస్వామి ప్రకటించడం గమనార్హం. అన్నాడిఎంకెతో పొత్తు ప్రకటించిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో బిజెపి వైపు ఉన్న మాజీ ఎఐఎడిఎంకె నాయకులు, మాజీ సిఎం ఓ పన్నీర్ సెల్వం, తన సొంత పార్టీ ఎఎంఎంకెకు నాయకత్వం వహిస్తున్న టిటివి దినకరన్ వంటి వారు ఈ కూటమికి దూరంగానే కనిపిస్తున్నారు. బిజెపి- ఎఐఎడిఎంకె కూటమి అటువంటి పార్టీలను ఎన్‌డిఎ కూటమిలో ఎలా తీసుకురాగలదో చూడాలి. చెన్నైలో తమ కూటమిని ప్రకటిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బిజెపి ఎఐఎడిఎంకె అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోదు లేదా తొలగించిన నాయకులను తిరిగి చేర్చుకోవాలని వారిని అడగదు. ఎటువంటి జోక్యం ఉండదు అని స్పష్టమైన హామీ ఇవ్వాల్సి రావడం గమనార్హం. 2016 ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేసిన బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. దాని 188 మంది అభ్యర్థులలో ఎనిమిది మంది తప్ప మిగిలిన వారందరూ డిపాజిట్లు కోల్పోయారు. 2.8% వద్ద, బిజెపి ఓట్ల వాటా 2011 ఎన్నికలలో పొందిన 2.2% నుండి స్వల్పంగా మాత్రమే పెరిగింది. అంతకు ముందు లోక్ సభ ఎన్నికలకు మాత్రమే పరిమితమైన ఎఐఎడిఎంకె- బిజెపి పొత్తు మొదటిసారిగా 2021లో అసెంబ్లీ ఎన్నికలకు విస్తరించింది. దానితో మొదటిసారిగా బిజెపి నాలుగు సీట్లు గెల్చుకోగలిగింది. ఆ పార్టీ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం ఇది మూడోసారి మాత్రమే. ఎఐఎడిఎంకె సీట్ల సంఖ్య 66కు పడిపోయింది. చాలా సీట్లలో పోటీ చేసిన ఎఐఎడిఎంకె తన ఓట్ల వాటాను 33.3%కి తగ్గించుకుంది. అయితే, కేవలం 20 సీట్లలో పోటీ చేసినప్పటికీ బిజెపి ఓట్ల వాటా స్వల్పంగా 2.6%కి పడిపోయింది. సెప్టెంబర్ 2023 లో, ఎఐఎడిఎంకె నాయకత్వంపై అన్నామలై చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య సంబంధాలను తెంచుకొనే వరకు వెళ్లడంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేశాయి. డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని కొనసాగించడంతో వారిద్దరూ ప్రభావం చూపలేకపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ స్థాయిలో పరిశీలిస్తే, ఒక్క సీటు కూడా గెలవలేకపోయినప్పటికీ, బిజెపి 59 సెగ్మెంట్లలో రెండవ స్థానంలో, 64 సెగ్మెంట్లలో మూడవ స్థానంలో నిలిచింది. వీటిలో, బిజెపి 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో 20 శాతం కంటే ఎక్కువ ఓట్లను, 20 సెగ్మెంట్లలో 30 శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించింది. ఆ బలంతోనే వచ్చే ఎన్నికలలో తన ఉనికిని మరింతగా పెంచుకునేందుకు బిజెపి ఉత్సాహ పడుతున్నది. తమిళ పార్టీలు తమ సైద్ధాంతిక పటుత్వం కోల్పోయాయని, దానితో ఇప్పుడు జాతీయ రాజకీయ పార్టీలకు తమిళనాడులో అనువైన వాతావరణం ఏర్పడుతున్నదని తుగ్లక్ సంపాదకుడు ఎస్ గురుమూర్తి భావిస్తున్నారు. అందుకనే అన్నాడిఎంకె- బిజెపి కూటమిని తమిళ ప్రజలు ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, జయలలిత మరణం తర్వాత అన్నాడిఎంకె శ్రేణులు అందరినీ ఉమ్మడిగా తీసుకెళ్లగల నాయకత్వం ఆ పార్టీలో కనిపించడం లేదు. మరోవంక బిజెపిని 'తమిళ్ వ్యతిరేక' పార్టీగా ప్రజలు చుస్తున్నారని, అందుకనే ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని దెబ్బ తిన్నామని గతంలో ఆ పార్టీ నాయకులు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి వ్యవహారం సైతం బిజెపిని 'తమిళ వ్యతిరేక' పార్టీగా చూపే ప్రయత్నాలకు ఊతం కలిగిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులే ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ రెండు సార్లు ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పడవేయడం ద్వారా సుప్రీం కోర్టు ద్వారా చివాట్లు తిన్న తర్వాత కూడా ఆయన వైఖరిలో మార్పు కనిపించడం లేదు. ఆ బిల్లుల్లో ఒక బిల్లు విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో గవర్నర్ పాత్ర నామమాత్రమే అని స్పష్టం చేస్తుంది. ఏప్రిల్ 16న అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమావేశం నిర్వహించారు. అయితే విశ్వవిద్యాలయాలపై ముఖ్యమంత్రి కన్నా తానే అధికుడని సంకేతం ఇచ్చేందుకు ఏప్రిల్ 25 నుండి మూడు రోజుల పాటు ఊటీలో అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం ఏర్పాటుచేసి, దానికి స్వయంగా ఉపరాష్ట్రపతి జగదేవ్ ధంకర్‌ను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు తీర్పు ధిక్కారమే అంటూ కేవలం డిఎంకే కూటమిలోని పక్షాలే కాకుండా అన్నాడిఎంకె,- బిజెపి కూటమిలోని పక్షాలు సైతం ఆగ్రవేశాలు వ్యక్తం చేస్తున్నాయి. చివరకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు సైతం గవర్నర్ చర్యను సమర్థింపలేకపోతున్నారు. గవర్నర్ చర్యలు రాజకీయంగా డిఎంకె కూటమికి బలం చేకూరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకనే తక్షణమే గవర్నర్‌ను మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవంక, అన్నామలైని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకురావడం ద్వారా తమిళ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా కొనసాగించాలంటూ అమిత్ షా చేస్తున్న ప్రయత్నాలు సైతం ఈ కూటమి సయోధ్యకు ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పరస్పర వైరుధ్యాల మధ్య ఈ కూటమి వచ్చే ఏడాది ఎటువంటి ఫలితాలు సాధించగలదో చూడాల్సి ఉంది.

# ఆంగ్లభాష అనివార్యమే!

ప్రపంచ పరస్పరం అర్థం చేసుకోవడానికి భాష ఒక బలమైన వారధి. భాష అంటే మానవాళి భావాలను ఒకరితో ఒకరు తమ ఆలోచనలను, భావాలను, సమాచారాన్ని పంచుకోవడానికి ఉపయోగించే ఒక వ్యవస్థ. భాష ద్వారానే మనుషులు తమ సంస్కృతిని, జ్ఞానాన్ని తరతరాలకు బదిలీ చేస్తారు. ఒకనాటి బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. భాష కేవలం భావ వ్యక్తీకరణకు ఒక సాధనమే కాదు ! అంతకు మించి ఒక గొప్ప సాంస్కృతిక సంపద అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ఆంగ్ల సాహిత్య శిఖరం, నాటక చక్రవర్తి విలియం షేక్స్పియర్ పుట్టిన రోజుతోపాటు మరణించిన రోజు కూడా కావడంతో ఈ రోజును ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకోవడం విశేషం. 1564 ఏప్రిల్ 23న జన్మించిన ఆయన విధి విచిత్రంగా సరిగ్గా 52 ఏళ్ల తర్వాత 1616 ఏప్రిల్ 23న కన్నుమూశారు. ఆంగ్ల సాహిత్యంలో తిరుగులేని రచయితగా షేక్స్పియర్ ఆధునిక ఆంగ్లభాషపై చెరగని ముద్రవేశారు. భాషతో ఆయన చేసిన సృజనాత్మక ప్రయోగాలు అద్భుతం. వందలాది కొత్తపదాలు, పదబంధాలను ఆంగ్ల భాషకు అందించారు. నేడు మనం విరివిగావాడే 'గాసిప్', 'ఫ్యాషన్', 'లోన్లీ' వంటి పదాలు మొదట షేక్స్పియర్ కలం నుండి జాలువారినవే. అంతేకాదు, 'బ్రేక్ ది ఐస్', 'ఫైంట్-హార్టెడ్', 'లవ్ ఈజ్ బ్లైండ్' వంటి ఎన్నో అందమైన పదబంధాలను ఆయనే పరిచయం చేశారు. ఆయన రచించిన 39 నాటకాలు, 154 సొనెట్‌లు, మూడు సుదీర్ఘ కథన పద్యాలు ఆంగ్ల సాహిత్యానికి దివ్యమైన కానుకలు. నిపుణులు భావించేదాని ప్రకారం ఆయన రచనల్లోని విషాదఛాయలు ఆయన వ్యక్తిగత జీవితంలోని దురదృష్టకర సంఘటనలకు అద్దంపడతాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే షేక్స్పియర్ సుమారు 1700 కొత్త పదాలను ఆంగ్ల భాషకు బహూకరించారు. 2025 సంవత్సరానికి ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం ఇతివృత్తం 'ఇంగ్లీష్: నిజంగా ప్రపంచ భాష'. ఈ అంశం ప్రపంచ భావ వ్యక్తీకరణ, సహకారంకోసం ఆంగ్లం పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, ఆంగ్లం విభిన్న సంస్కృతులను ఎలా కలుపుతుంది ? భావ వ్యక్తీకరణ అడ్డంకులను ఎలా తగ్గిస్తుంది? అనే విషయాలపై చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ దౌత్యం, సాహిత్యం, శాస్త్రవిజ్ఞానం, విద్య వంటి అనేక రంగాలలో ఆంగ్లం ప్రాముఖ్యతను ఈ రోజున గుర్తు చేసుకుంటారు. నేటి ప్రపంచంలో బహుభాషావాదం ప్రాధాన్యతను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రత్యేక స్థానాన్ని చాటి చెప్పడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. యునెస్కో 2010లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచంలోని 75 కంటే ఎక్కువ దేశాలు ఆంగ్లాన్ని తమ అధికారిక భాషగా గుర్తించాయి. భాషను అన్వేషించడం ద్వారా బహుభాషావాదం సాంస్కృతిక వైవిధ్యాన్ని ఎలా




పరిరక్షిస్తుందో తెలియజేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఆంగ్ల భాషా దినోత్సవం చరిత్ర, సంస్కృతి, భాషతో ముడిపడి ఉన్న విజయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవ భాషగా ఆంగ్లం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రపంచీకరణ యుగంలో ఆంగ్లం నేర్చుకోవడం ఒక అనివార్య అవసరంగా మారింది. వివిధ దేశాల ప్రజలు ఒకరితో ఒకరు సులభంగా సంభాషించడానికి ఇది ఒక విశ్వ వేదికగా ఉపయోగపడుతుంది.

బహుళజాతి కంపెనీలు ఆంగ్లంపై పట్టు ఉన్న ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన కొనసాగుతోంది. సైన్స్, ఏవియేషన్, కంప్యూటర్లు, దౌత్యం, పర్యాటకం వంటి అనేక కీలక రంగాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలు అధికంగా ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆంగ్లమే ప్రాథమిక ఆధారం. నేటి డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయబడిన సమాచారంలో 80 శాతానికి పైగా ఆంగ్లంలోనే ఉండటం విశేషం. దాదాపు అన్ని ముఖ్యమైన వెబ్‌సైట్‌లు ఆంగ్లంలోనే రూపొందించబడ్డాయి. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు ఆంగ్లం ఒక కీలకమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలు విజయవంతంగా కొనసాగించడానికి ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం. ఆంగ్లం నేర్చుకోవడం కేవలం ఉద్యోగ అవకాశాలనే కాకుండా ఇతర సంస్కృతులను అర్థం చేసుకోవడానికి, విభిన్న ప్రాంతాల ప్రజలతో నిజమైన అనుబంధం ఏర్పరచుకోవడానికి, వారి జీవనశైలిని తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 కోట్ల మంది ప్రజలు ఈ భాషను మాట్లాడుతున్నారు. ఈ సంఖ్య 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మన భారతదేశంలో దాదాపు 14 కోట్ల మంది అంటే జనాభాలో 10 శాతం మంది ఆంగ్లం మాట్లాడేవారు ఉన్నారు. ఆంగ్లం మాట్లాడే వారిని 'ఆంగ్లోఫోన్స్' అని పిలుస్తారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండవ స్థానంలో ఉన్న మాండరిన్ చైనీస్ కంటే ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య 28 శాతం అధికంగా ఉండటం గమనార్హం. సుమారు 1500 సంవత్సరాల క్రితం కేవలం మూడు తెగల ప్రజలు మాత్రమే ఈ భాషను మాట్లాడేవారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 95 కోట్ల మంది ఆంగ్లాన్ని వారి మొదటి భాషగా, మరో 60 కోట్ల మంది రెండవ భాషగా మాట్లాడుతున్నారు. ఆంగ్లం ప్రపంచంలో అత్యంత విస్తృతంగా మాట్లాడబడుతున్నందున దీనిని తరచుగా 'ప్రపంచ భాష' గా అభివర్ణిస్తారు. ఇది ఆధునిక యుగం భాష. అనేక దేశాలలో అధికారిక భాష కానప్పటికీ ప్రస్తుతం ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా బోధించే ఒక విదేశీ భాషగా ప్రాచుర్యం పొందింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సహా అనేక ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల అధికారిక భాషల్లో ఆంగ్లం ఒకటి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో పనిచేసే వ్యోమగాములకు రష్యన్‌తో పాటు ఇది ఒక సహ అధికారిక భాష కావడం దీని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆంగ్లం ఇతర భాషల నుండి అనేక పదాలను స్వీకరించింది.

# సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం






అర్ధ శతకంతో మెరిసిన హిట్‌మ్యాన్.. సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం %ఙూా% 2025 : ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్(%వీబఎఝఱ ×అఎఱుఅం%) జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూా=ఎ%)ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కమిన్స్ బృందం తడబడిన చోట ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ(70) ఖతర్నాక్ బ్యాటింగ్ చేశాడు. 36 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్(40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లో మిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబైకి ఐదో విజయాన్ని కట్టబెట్టాడు. దాంతో.. ముంబై మూడో స్థానానికి ఎగబాకగా.. ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది.సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపాడు. దాంతో, 77 వద్ద రెండో వికెట్ పడిందిలవరుస విజయాలతో దూసుకుపోతున్న ముంబై ఇండియన్స్ ఖాతాలో మరో విజయం చేరింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ పై ఘన విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఏకంగా మూడో స్థానానికి చేరుకుంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మరో పరాజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.%వరుస విజయాలతో దూసుకుపోతున్న ముంబై ఇండియన్స్ ఖాతాలో మరో విజయం చేరింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూా=ఎ%)పై ఘన విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఏకంగా మూడో స్థానానికి చేరుకుంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మరో పరాజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ టీమ్‌తో (%ూా=ఎ జం వీ×%) సన్‌రైజర్స్ తలపడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన లక్ష్యాన్ని ముంబై సునాయాసంగా ఛేదించింది ). రోహిత్ శర్మ (46 బంతుల్లో 70) మరో అర్ధశతకం సాధించాడుఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. రెండో ఓవర్లోనే ట్రావిస్ హెడ్ (0) అవుటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో ఇషాన్ కిషన్ (1) బంతి బ్యాట్‌కు తగిలిందనుకుని తనకు తానుగా మైదానాన్ని వీడి వెళ్లిపోయాడు. అయితే రీప్లేలో బంతి బ్యాట్‌కు తగల్లేదని తేలింది. ఆ తర్వాతి ఓవర్లోనే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (8) పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి (2) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు.టాపార్డర్‌లో నలుగురు బ్యాటర్లలో ఒక్కరూ కూడా పది పరుగులు చేయలేకపోయారు. టాపార్డర్ విఫలమైనా హెన్రిచ్ క్లాసెన్ (71) అర్ధశతకంతో ఆదుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ కోలుకుంది. అతడికి అభినవ్ మనోహర్ (43) సహకరించాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 99 పరుగులు జోడించారు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ నాలుగు వికెట్లు తీశాడు. దీపక్ ఛాహర్ రెండు వికెట్లు తీశాడు. బుమ్రా, హార్దిక్ పాండ్యా ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.











## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 | 1.10 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 | 0.65 |
| బెంగళూరు | 8 | 5 | 3 | 10 | 0.47 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 9 | 5 | 4 | 10 | -0.05 |
| ముంబై | 8 | 4 | 4 | 8 | 0.48 |
| కోల్‌కతా | 8 | 3 | 5 | 6 | 0.21 |
| రాజస్థాన్ | 8 | 2 | 6 | 4 | -0.63 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 | -1.39 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్,
గె-గెలుపు, ఓ-ఓటమి,

# శారీరక అవసరాలు, నీతి సూత్రాల మధ్య

# నలిగిపోతున్న ఆధునిక స్త్రీ కథ నాతి చరామి

స్త్రీ జీవితాలను, జీవన అనుభవాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది. అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాద్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది. నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగాను చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్ధం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విష యానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగిం చుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పధంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"

2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి అతనున్న ట్టుగానే జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు.


గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్ధిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్ధం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్దపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్దిని బైటపెట్టి వారికి బుద్ది చెపుతుంది గౌరి.

కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్ధాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవ డానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు. శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్ధం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్ధం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్ధం కాదు.

ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్ధికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్ధం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్ధం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు.

కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది. తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు. గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్ధమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్ధం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్ధం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది. గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు.

ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం. వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలోచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్ధం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి.



## ఇటెటు రమ్మంటే ఇల్లంత నాదే అన్నడట



కొందరి స్వభావాలు గమ్మతి ఉంటయి. మనమేదో సహాయం చేస్తాం అనుకుంటాం. పాపం ఆపదలో ఉన్నడు గదా అని ఏదైనా చేతనైన పని లేదా అవసరమైన రీతిగ ఆదుకుంటాం. దీనిని ఆసర చేసికొని తన పని తాను చేసుకోకుండా మన పనిలో వేలు పెడుతడు లేదా మనమీదనే ఆధిపత్యం చలాయిస్తడు. తనకు సహాయం చేసిన దానికి కృతజ్ఞతపూర్వకంగా కూడా ఉండకుండా ఇదంతా నాదే అట్ల కాదు ఇట్ల చేయాలి అని మనలో ఇన్వాల్వ్ అయ్యే వాళ్ళను 'ఇటెటు రమ్మంటే ఇల్లంత నాదే అన్నట్టు' వ్యవహరిస్తున్నడు అనే సామెత వాడతరు. ఒక్క సామెతతోనే ఎదుటి వాళ్ళ మనస్తత్వం పూర్తి చెప్తది. ఇట్లాంటోల్లను చూస్తే ఇంకెవ్వరికీ సహాయం చేయబుద్ధిగాని పరిస్థితి వస్తుంది. అంటే ఇట్ల అందరు ఉండరు. అక్కడక్కడ అందరికి తారపడుతరు. అట్లని ఎవరికి ఎవరం ఆపతి సంపతిల సహాయం చేసుకోకుండా ఉండలేదు కదా! ఇట్లాంటోల్లే మరికొందరు ఉంటరు. వాళ్ళు మనతోటే ఉంటరు మన సహకారంతోనే జీవనం కొనసాగిస్తరు. ఆఖరుకు మనకే ఎసరుపెట్టే పనులు చేస్తరు. ఇటువంటి వాళ్ళను 'తిన్నింటి వాసాలు లెక్కపెడుతడు' అని అంటరు. అంటే ఈ ఇంట్లనే అన్నం దింటడు. ఇంటి వాసాలు అంటే పైకప్పు అన్నట్టు పై కప్పులో ఎన్ని కట్టెలు ఉన్నయి ఎట్లా కన్నం వేయాలి అనే లెక్క చూస్తడు అనే అర్థంలో వాడుతరు. లేదా పై గూనకప్పు విప్పుకొని లోపలికి దునికి దొంగతనం చేసేవాళ్లు. అంటే ఆ ఇల్లు సంగతి సదరు దొంగకు పూర్తిగ తెలియ లేకుంటే కుదరదు. పగటిపూట రకరకాల వేశాలు వేసుకొని ఇంటి ముందట వాకిట్లో ఇంటి ఆవరణ చూస్తరు. అక్కడే ఆకలి అయితే అన్నం అడుక్కొని తింటరు. వచ్చిందే రాత్రి దొంగ తనంకు రెక్కి నిర్వహి స్తడు. అందుకే ఇటు వంటి వాళ్ల ను వీడు తిన్నింటి వాసాలు లెక్క పెడతడు అని వ్యవహరిస్తారు. ఇదే ఇల్లుకు సంబంధించి మరో సామెత 'ఇల్లు కాలి ఒకడు ఏడుస్తాంటే సుట్టకు అగ్గి కావాలన్నట్టు' అంటరు. సుట్టకు అగ్గి కోసం కాలిన ఇంట్లనే నిప్పులు ఏరుకుంటరు. ఇంక మరో విధంగా కూడా అంటరు. ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయి బాధలో ఇంటివాళ్లు ఏడుస్తుంటే ఇంకో ఆయన ఆ బాధలో పాలుపంచుకోకుండా అరే సుట్ట తాగేందుకు నిప్పులే దొనరతయి అని సంబరపడితే ఎట్లా ఉంటది. పూర్వం అగ్గిపెట్టెలు లేని కాలంలో చుట్టలు బీడీలు అంటుపెట్టుకునేందుకు ఎవరింటికైనా వెళ్ళి నిప్పులు తెచ్చుకునేది. ఏ సందర్భం సమయం లేకుండా తన స్వార్థమే చూసుకునేవాళ్ళను ఇల్లుకాలి ఒకడు ఏడుస్తుంటే... అంటరు.

## నీలి గోరింట...

రెక్కలు విపుకున్న కలల్ని
గుండె గూట్లో పొదవుకున్న ఆవేదనల సానువులని
ప్రేమ సంగీత శృతులని
బాధ్యతామయ గతుల్ని
ఒక్క కూర్పుతో మనకు అందించేందుకు తానై వస్తోంది
నేను నిగ్రహి
నేను సంగ్రహి
నేను ఆగ్రహి! అంటూ జరామరణ మాయలెరుగని
అక్షర లక్షతలు తీసుకుని వస్తోంది
ఓదార్పు నీలిమగా
మాధుర్య నీలిమగా
జోల పాట నీలిమగా
వేట పదును నీలిమగా
మెరుపు వర్ణ నీలిమగా
ఊరట పాదుల నీలిమగా
దారిదీప నీలిమగా
వినమ్ర వినుత నీలిమగా
నలుబది కవితల కదంబ హారముగా తాను వస్తోంది



ఎందుకిలా ఊరిస్తావని అడుగుతున్నారా!? ఎందుకింత ఉపోద్ఘాతాన్ని కురిపిస్తున్నావని ఆశ్చర్యపోతున్నారా!?

పిండాన్ని గర్భస్తం గానే విచ్ఛిన్నం చేసిన ఓ అతివ భావోద్వేగ దుఃఖంలో దేశాన్ని మునిగి చచ్చిపొమ్మనే ఆ నిర్భయ గుండెను ఇలానే కదా తలచుకోవాలి, బతకడానికి కూడా కాస్త మరణం కావాలనీ, ఎవరి అభిజాత్యాలు, అహంకారాలు, ఆధిపత్యాలు ఏ ఒక్కరి సొంతానికో కాకూడదంటూ, ప్రేమ నిప్పులా వ్యాపించాలనే పరివ్యాప్త ఆలోచనను ఇలాగే కదా స్వాగతించాలి.

"మాఖీ పిల్లా"
కాషాయ కర్కశత్వానికి
బలైపోతున్నజిజి
నీ కథ విన్నాక
నన్ను కాస్త కాస్త
నీలోకి ఒంపుకున్నాక
నా తనువంతా కన్నీటి
సముద్రమయ్యాకజిజి

అనే సహానుభూత సమాహారాన్ని ఇలా వేవేల వెలుగుల మధ్యకు రప్పించాలి, చీకటి మిగిల్చిన గాయాల్ని బహిర్గత పరచి అనుయాయపు రోజుల్లోకి పయనింపచేయాలి. అమరత్వ సిద్ధికి తనను తాను వికసింప చేసుకున్న పుష్ప విలాప సౌందర్యాన్ని ఇలానే కదా వీక్షించాలి.

అవును ఈ ఆగ్రహి అనేక భావోద్వేగాల, రసోద్వేగాల సమాహారిణి, నిత్య నూతన వేదనల ప్రవర, పాత బడని అతివల మనో వ్యధల జ్వలన అందుకే

పుట్టుకతోనే ఓ ఆయుధం కావాలని
అది అచ్చోసిన ఆంబోతు నైజాలను హతమార్చాలని మనసా వాచా కర్మణా కవనమై కన్నీరొలికిస్తింది , దుఃఖానికే దుఃఖం ముంచుకొచ్చేలా చేసిన కనిపించని శత్రువుని కడతేర్చేదెలా? అంటూ గుబులు వాకిట వాడిన పువ్వై విలపిస్తుంది.
వై మీ టూ అంటూ నూరొక్క నారీ లోకం కోసం గొంతు పగిలే పొలికేక పెడుతుంది.
ఏ స్త్రీ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వకారణం
స్త్రీ జాతి చరిత్ర సమస్తం
పురుష పీడన పరాయణత్వం
అంటూ మూడంకెలు వేసుకు కూర్చున్న మూఢత్వ ముసుగును తెరచి చూపిస్తుంది.

యుద్ధపు రంకెలను ఎంత ఒడుపుగా తిప్పికొట్టిందో అంతే లాలనతో నువ్వూ నేనుల బంధాన్ని పరిమళింపచేయడం ఈ కవయిత్రి కలానికున్న బలం. బ్రాహణత్వ మేలి ముసుగు వేసుకుని విర్ర వీగుతున్న మనువాద మనుషులు అనే నానుడిలో నలిగి, బండ బారిన గుండెతో , కన్నీరుని కారడం కూడా నేరమని నసిగే సమసమాజం మీద విరక్తితో ఉన్న ఓ సదరు మహిళ, సగటు అబల వినిపించిన ఈ రాగాలాపనల నిండా ఎన్ని జగాల చరిత్రలు పునరావృతం అవుతున్నాయో, అన్నిటికి అన్నీ ఆలోచనల లావాలు వెదజల్లుతున్నాయి. ఆమెకు అందరూ ఒకటే అని, ఆమెలందరూ ఒకటే నని ఎప్పటికీ గుర్తుంచుకునే కొన్ని శబ్దాలు ఈ కవితల నిండా ప్రవహిస్తున్నాయి.

అమ్మ, ప్రేమ
నాన్న, నమ్మకం
అతడు, ఆమె
అబ్బాయిని బెగొచ్చేయమనే ఆమె బెంగ
వర్షాన్ని, వర్ష వర్ణాలను కలబోసిన మెరుపు

అన్నీ ఈ ఆగ్రహి తొలి సంతకంలో మిలమిలా మెరిసే అక్షర రవ్వలై చక్కగా కుదురుకున్నాయి, అర్ధ నిమీల హృదయాలపై మెత్తగా వాలుతున్నాయి. అన్నీ నేనే చెప్పేస్తే మీరెలా ఆస్వాదిస్తారో నాకు ఎలా తెలిసేది...

అందుకే కళ్ళల్లో ఆనందపు వత్తులు వేసుకుని ఈ 26 న ఎదురెళ్ళంది , అవ్యాజ్య ప్రేమ ఆలింగనాల నడుమ ఈ నీలిమను గుండెలకు హత్తుకోండి..